రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 23 | బుధవారం 12 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 23 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 12 WEDNESDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

# అలా చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు...

## అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచన!

అమరావతి: ప్రజలు తమ వద్దకు వచ్చినప్పుడు వారి సమస్యలు, బాధలను ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఓపికతో వినాలని, వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. కొంతమంది అధికారులు, సిబ్బంది ప్రజలతో దురుసుగా ప్రవర్తించే తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందన్నారు. సచివాలయంలో ప్రజా వ్యవహారాలపై సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లా ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... పింఛన్ల పంపిణీ సమయంలో లబ్ధిదారులతో కొంతమంది అధికారులు దురుసుగా ప్రవర్తించడం, దబాయించడం లాంటివి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఇలా చేయడం వల్ల మంచి చేసినా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మనందరం ప్రజలకు జవాబుదారీ అనే విషయాన్ని తప్పకుండా గుర్తు పెట్టుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. మన వద్దకు వచ్చే ప్రజల బాధలు, సమస్యలను ఓపికతో వినడం ప్రధానం అని పేర్కొన్నారు. అధికారుల పనితీరును అంచనా వేయడంలో వారి ప్రవర్తన చాలా కీలకమని, దీన్ని గుర్తుపెట్టుకుని అందరూ పని చేయాలని తెలిపారు. ఇక రాబోయే రోజుల్లో ప్రభుత్వం చేస్తున్న పనుల పట్ల ప్రజలు ఏ మేరకు సంతృప్తిగా ఉన్నారనే అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఒక వినూత్న పద్ధతిని తీసుకువస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. తద్వారా ఏ విభాగం ఏ విధంగా పని చేస్తుంది... అధికారులు పనితీరు ఏంటి... లోపాలు ఎక్కడ ఉన్నాయి... అనే విషయాలపై ఒక అంచనా వస్తుందన్నారు.



### రంగరాజన్ పై దాడి హేయం... దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా: ఏపీ సీఎం చంద్రబాబు

హైదరాబాదులోని చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై రామరాజ్యం సంస్థ సభ్యులు దాడి చేయడం తెలిసిందే. చిలుకూరు ఆలయానికి వచ్చే భక్తులను తమ సంస్థలో చేర్చాలని రామరాజ్యం వ్యవస్థాపకుడు వీరరాఘవరెడ్డి కోరగా, రంగరాజన్ అందుకు నిరాకరించారు. దాంతో రామరాజ్యం సభ్యులు ఆయనపై దాడికి పాల్పడ్డారు. రంగరాజన్ పై దాడిని ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా దీనిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. చిలుకూరు ఆలయ ప్రధాన పూజారి రంగరాజన్ పై దాడి హేయమని, దీన్ని తాను ఖండిస్తున్నానని తెలిపారు. మనం నాగరిక సమాజంలో ఉన్నాం, భేదాభిప్రాయాలు ఉన్నప్పుడు మర్యాదగా మాట్లాడుకోవడం సబబు... ఎప్పటికీ ఇదే సరైన మార్గం అని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హింసకు తావులేదని, హింస ఏ రూపంలో ఉన్నా అది ఆమోదయోగ్యం కాదని చంద్రబాబు స్పష్టం చేశారు.

### గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం..

గిరిజన హక్కుల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం తమకు లేదని సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. గిరిజన జాతుల




అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని ఆయన పేర్కొన్నారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందిస్తున్నామని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తేవడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయిందని ఆయన అన్నారు. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమ ప్రభుత్వానికి ఏమాత్రం లేదని సీఎం స్పష్టం చేశారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజనులను కోరారు. సమాజంలో అట్టడుగున ఉన్న గిరిజనుల అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించా: పురందేశ్వరి

## ఢిల్లీలో కేంద్రమంత్రి కుమారస్వామితో పురందేశ్వరి భేటీ

## స్టీల్ ప్లాంట్ అంశం ప్రస్తావించానని వెల్లడి

### ప్లాంట్ ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారని వివరణ



న్యూఢిల్లీ : రాజమండ్రి ఎంపీ, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నేడు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో భేటీ అయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చించానని వెల్లడించారు. ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు అందేలా చూస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ భేటీలో కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పురందేశ్వరి... కుమారస్వామికి వినతి పత్రం కూడా సమర్పించారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలు, ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచీగా మంత్రుల, కార్యదర్శుల సమావేశం

## రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి

**అమరావతి,):** రాష్ట్ర అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులను భాగస్వామ్యం చేస్తూ వారికి దశ దిశ నిర్దేశించే విధంగా మరియు రాష్ట్రాభివృద్ధికి ఒక దిక్సూచీగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ .. ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర మంత్రులను, కార్యదర్శులను కార్యోన్ముఖులుగా చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలను ఈ సమావేశంలో జారీ చేయడం జరిగిందన్నారు. ఫైళ్ల క్లియరెన్స్ ను వేగవంతం చేయాలని, ఫైనాన్స్ కు సంబంధించినవి మినహా మరే ఇతర ఫైళ్లు పెండింగ్ లో ఉండకూడదని స్పష్టం చేశారన్నారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన ఫైనాన్స్ కు సంబంధించిన ఫైళ్లను సి.ఎస్.తో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ-ఆఫీసు అమలుపై సమీక్షిస్తూ ఈ మాసాంతాని కల్లా అన్ని శాఖలు ఈ-ఆఫీసుకు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రజల సమస్యలను ఓపిగ్గా వినాలని, వారితో దురుసుగా ప్రవర్తించ వద్దని, వారి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ వాటి తక్షణ పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి "స్వర్ణ ఆంధ్ర ఏ 2047" విజన్ ను అనుసరించి 15 శాతం వృద్ధి రేటును సాధించడానికి, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే లక్ష్యంగా



ఎటు వంటి చర్యలు చేపట్టాలో మేథో మధనాన్ని తీవ్రతరం చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆదేశించారన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జిఎస్‌డిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో 2025-26 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభి వృద్ధికి దోహదపడేలా రూపొందించాలని సూచించారన్నారు. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను రాబట్టే విధంగా మంత్రులు, కార్యదర్శులు కృషిచేయాలని సూచించారు. తెలంగాణతో పోలిస్తే జిఎస్‌డిపిలో రూ. 87,000 కోట్ల లోటు ఉందని, కొనుగోలు శక్తిని పెంచాలని పేర్కొన్నారన్నారు. జిఎస్‌డిపి లక్ష్యాలను చేరుకోవడానికి వ్యూహాత్మక విధానం అవసరమనే విషయాన్ని కార్యదర్శులు గుర్తించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో విజన్ మానిటరింగ్ యూనిట్ ను ఏర్పాటు చేసి జిల్లాల ద్వారా నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని, జిఎస్‌డిపి వృద్ధికి దోహదపడే ప్రాజెక్టులను గుర్తించి, వాటిని ప్రత్యేక పోర్టల్ ద్వారా ట్రాక్ చేసే విధంగా ఆలోచన చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీరును ముఖ్యమంత్రి సమీక్షిస్తూ ఇంకా రెవెన్యూ, హోం, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్ విభాగాల్లో పెండింగ్ లో నున్న సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారన్నారు. పెన్షన్ పంపిణీ, అన్న క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు, దేవాలయ సేవలపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించి వారి సంతృప్తి స్థాయిని తెలుసుకోవడమే కాకుండా వారి సంతృప్తి స్థాయికి దిగువ ఉన్న శాఖలు వాటి పనితీరును మెరుగు పర్చుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టంగా ఆదేశించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టుల సత్వర అమలుకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పీఎంజీ (ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ ) విధానాన్ని రాష్ట్రంలోని అన్ని శాఖలు ఈ నెలఖారు లోగా అవలంబించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. దాదాపు రూ.50 కోట్ల పైబడిన ప్రాజక్టును క్షణ్ణంగా ట్రాక్ చేస్తూ ఆ ప్రాజక్టుల సమస్యలను త్వరితగతిన పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ క్రింద ప్రస్తుతానికి దేవాదాయ, రెవిన్యూ, ఇంధన, ఏపిఎస్ఆర్టిసి, అన్న క్యాంటీన్, పిజిఆర్సి, సిడిఎంఏ తదితర ఏడు శాఖకు సంబందించి 158 సేవలు అందుబాటులోకి తేవడం జరిగిందని, మిగిలిన శాఖలకు సంబందించి మరో 500లకు పైగా సేవలను అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రజల కోరికలు, డిమాండ్లు, అభిప్రాయాలను కూడా తెలుసుకునేందుకు కూడా ఈ వాట్సాప్ సేవలను భవిష్యత్తులో అన్ని శాఖలు వినియోగించాలని, ఈ యాప్ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. వాయిస్-ఎనేబుల్డ్ సేవలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారని ఆయన తెలిపారు.

# జగన్ హయాంలో లిక్కర్ స్కాంపై త్వరలోనే చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర

- గత ప్రభుత్వ హయాంలో భారీ లిక్కర్ స్కాం జరిగిందన్న కొల్లు రవీంద్ర
- తప్పు చేసిన వాళ్లు తప్పించుకోలేరని వ్యాఖ్యలు
- కల్లు గీత కార్మికులకు మద్యం దుకాణాలు కేటాయిస్తున్నామని వెల్లడి
- జగన్ ఓర్వలేక కోర్టుకు వెళ్లారని విమర్శలు

అమరావతి: మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో భారీ లిక్కర్ స్కాం చోటుచేసుకుందని అన్నారు. జగన్ హయాంలో లిక్కర్ స్కాంపై త్వరలోనే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు మద్యం షాపులు కేటాయిస్తుంటే జగన్ ఓర్వలేక కోర్టుకు వెళ్లారని విమర్శించారు. మద్యంలో దోపిడీ చేస్తున్నారంటూ తమపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. జగన్ నాసిరకం మద్యం ఇస్తే, తాము అధికారంలోకి వచ్చాక నా ణ్యమైన మద్యం ఇస్తున్నామని, మంచి బ్రాండ్లు అందుబాటులోకి తీసుకు వచ్చామని కొల్లు రవీంద్ర వివరి ంచారు. మద్యం నాణ్యతలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. బెల్టు షాపులు నడిపిన చరిత్ర జగన్ ది అని వ్యాఖ్యానించారు.



# పీ.ఎం.ఎఫ్.పి.ఈ క్లస్టర్లను నెలకొల్పాలి

## ప్రాథమిక రంగాలు మరింత వృద్ధి సాధించాలి: అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

**పార్వతీపురం,:** ప్రధాన మంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ ( పీఎంఎఫ్ఎఈ) కింద జిల్లాలో కుటీర ఆహార పరిశ్రమల యూనిట్ల స్థాపనకు క్లస్టర్లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. పీఎంఎఫ్ఎఈ, ప్రాథమిక రంగాల వృద్ధిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు, ఎస్.హెచ్.జి బృందాలు, వ్యక్తిగత యూనిట్లు స్థాపించుకునేలా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించి దరఖాస్తు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం ప్రాథమిక రంగాల వృద్ధిపై సమీక్షిస్తూ సేంద్రియ వ్యవసాయం జిల్లాలో ఎక్కువగా జరుగుతుందని, కావున సేంద్రియ పంటల రైతులను ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి మూడు మాసాలకు ఉత్తమ సేంద్రియ రైతులకు అవార్డులను ప్రకటించి ప్రోత్సాహించాలన్నారు. పంటలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఉద్యాన వన పంటలు ఎక్కువగా పండించేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. మత్స్య సంపద వృద్ధికి జిల్లా అనుకూలమని, 58 శాతం నీటి వనరులు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రస్తుతం 70 లక్షల పెంపకం మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక రంగాలపై సంబంధిత అధికారులు మరింత వృద్ధి సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, పట్టు, పశు సంవర్ధక శాఖల అధికారులు కె.రాబర్ట్ పాల్, బి శ్యామల, వి.తిరుపతయ్య, ఎ.వి.సాల్మన్ రాజు, డా.ఎస్.మన్మధరావు, ఎల్డీఎం ఎన్.విజయ స్వరూప్,డీఆర్డిఏ పీడీ వై.సత్యం నాయుడు, కేవికె శాస్త్రవేత్త డా.శ్రీనివాస్ రాజు, పీఎంఎఫ్ఎఈ జోనల్ మేనేజర్ ఐ.శ్రీనివాస్, సభ్యులు, ఐటిడీఎ, డివిజనల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# ర్యాగింగ్‌కు పాల్పడి విలువైన జీవితాలు నాశనం చేసుకోవద్దు...



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 11: ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని బాపట్ల పట్టణ సీఐ ఆర్ రాంబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆచార్య ఎన్జీరంగా ఫుడ్స్ సైన్స్ కళాశాలని కళాశాల అసోసియేట్ డిన్ సర్దర్ బేగ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా యాంటీ ర్యాగింగ్ చట్టంపై ఫుడ్ .సైన్స్, అగ్రికల్చరల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ సిఐ రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని స్పష్టం చేశారు. ఎవరైనా ర్యాగింగ్లు చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే ఉపాధ్యాయు లకు తెలపాలని సూచించారు. విద్యార్థుల మేలు కోసం ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురా వాలన్నారు. విద్యార్థుల పట్ల గౌరవంగా ఉండాలని ఆయన సూచించారు. అసోసియేటెడ్ డీన్ సర్దార్ బేగ్ మాట్లాడుతూ చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణకుమారి విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 11: పట్టణ ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సహకారం అవుతుందని పట్టణ మున్సిపల్ కమీషనర్ జి రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని 23వ వార్డు వివేకనంద కాలనీ మున్సిపల్ పార్కును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో ప్రజల భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలను వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ఆయన కోరారు. అందుకోసం పట్టణ ప్రజలకు డస్ట్ బిన్ ను ఆయన పంపిణీ చేశారు. పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమంలో ఆదర్శ వార్డుగా వివేకానంద కాలనీ ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా పట్టణంలో తెల్లవారుజామున పలు వార్డులలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడియారా స్తంభం వద్ద గార్బేజి లిఫ్టింగ్ పాయింట్లు పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థను వెలుగు పర్చాలని దోమల ద్వారా లార్వభివృద్ధి చెందకుండా డ్రైనేజీల నందు ఆయిల్ బాల్స్ ను ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కరుణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ, మెప్మా సీఎం.ఎ ఠనర్రసుబ్రహ్మణ్యంపాల్గొన్నారు.

# నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 11: చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో సోమవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని రిసార్ట్స్, లాడ్జీలు, హెూటల్స్, దాబాలు, రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించారు. వాటిలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేసినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడానికి ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా పరిధిలోని రిసార్ట్స్, లాడ్జీలు, హెూటల్స్, దాబాలు, రెస్టారెంట్ లను జిల్లా పోలీస్ అధికారులు తనిఖీ చెయ్యడం జరిగిం దన్నారు. రికార్డులను పరిశీలించి, ఇతర ప్రాంతాల నుండి వచ్చి బస చేస్తున్న వారి సమాచారం తెలుసుకోవడం జరిగింద న్నారు. వారిలో గతంలో నేరాలకు పాల్పడిన వారు ఎవరైన ఉన్నారనే సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. హెూటళ్ళు, లాడ్జీలు, రిసార్ట్స్ లలో బస చెయ్యడానికి వచ్చే వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసి, వారి వివరాలు క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలని నిర్వాహుకులకు సూచించారు. ఎక్కడి నుంచి వస్తున్నారు, ఏ పని మీద వచ్చారు, ఎన్ని రోజులు పాటు బస చేస్తారు వంటి వివరాలను క్షుణ్ణంగా రికార్డులలో పొందు పరచాలన్నారు. ఎవరైనా వివరాలను వెల్లడించడానికి నిరాకరిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందిం చాలన్నారు. వచ్చి పోయే వారు స్పష్టంగా కనిపించే విధంగా నిర్వాహకులు తగిన విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యా లన్నారు. ఎవరైనా అనుమా నాస్పదంగా వ్యవహరి స్తున్నా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ డానికి అవకాశం ఉన్న అట్టి వారికి ఆశ్రయం కల్పించరాదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకుంటే వాటి యాజమాన్యం పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవాంఛ నీయ ఘటనలు జరురుతున్నా, జరిగే అవకాశం వున్న వెంటనే సంబంధిత పోలీసులకు సమా చారం అందిం చాలని, (లేదా) డయల్ 112 కు కాల్ చేసి సమాచారం అందజేయాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.



# ఆలపాటి అఖండ విజయానికి కూటమి కృషి



ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదు కు

రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 11: పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కూటమీ అభ్యర్థులు కరపత్రాలను పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక 32 వ వార్డులో శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఉమ్మడి కృష్ణ, గుంటూరు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ తెలియజేసి కూటమి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో విజయం అందించేందుకు తోడ్పడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్ని కల పరిశీలకులు రూపానంద రెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వ యకర్త నామన వెంకట శివన్నారాయణ, బిజెపి నాయకులు బాల నారాయణ, మందపాటి ఆంధ్రేయ, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ప్రయాణించుట సురక్షితమైన భావన ప్రజల్లో కల్పించేందుకు ఆర్టీసీ కృషి




రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 11: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా స్థానిక బాపట్ల కొత్త బస్టాండ్ నందు మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డిపో మేనేజర్ బి శ్రీమన్నారాయణ, బాపట్ల ఏరియా వైద్యశాల డాక్టర్ కోటేశ్వరరావు తో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరంలో 20 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ డ్రైవర్ల అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఏటా రోడ్డు భద్రత వారోత్సవాలలో నిర్వహిస్తున్నమన్నారు. ఆర్టీసీలో ప్రయాణించుట సురక్షితమైన భావన ప్రజల్లో కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ పార్సెల్ సర్వీసెస్ సేవలకు ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుందన్నారు. రక్తదానం చేసిన వారికి పండ్లు, పండ్ల రసము, ఓఆర్ఎస్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జి పి నాగేశ్వరరావు, అసోసియేషన్ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘంటసాల 51వ వర్ధంతికి ఘన నివాళ్ళు



రాయల్ జర్నలిజం(చీరాల) పిబ్రవరి 11: తరాలు మారిన ఘంటసాల తెలుగు వారి హృదయాల్లో నిలిచే ఉంటారని చీరాల ఘంటసాల విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఘంటసాల 51 వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో చీరాలలోని ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి చీరాల ఘంటసాల విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మన్ గజవల్లి శ్రీనివాసరావు, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డిలు హాజరయ్యారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అమర గాయకులు ఘంటసాల ఎల్లప్పుడు తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని,ఆధునిక సాంస్కృతిక రంగం ప్రజలపై విషా ప్రభావం నింపుతుందని అన్నారు. తరాలు,అంతరాలు నూతన ఆర్థిక,విద్య,విధానాలు వేగంగా మారుతున్న జీవనశైలి ప్రపంచీకరణ పాశ్చాత్య ప్రభావాలు సంస్కరంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నారు. ఘంటసాల అంటే కేవలం పాటలే కాదని ఉన్నత విలువలతో కూడిన సంగీతాన్ని మనకు అందించిన ఘనత ఘంటసాలకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చుతుని బాబురావు,ఎస్ కె అజాద్, కోండ్రు రత్నబాబు, మిలటరీ శ్రీను, కాగిత మంగపతి, నాగిరెడ్డి, అప్పన్న, ఎస్ కాళిదాసు, పందింటి డేవిడ్, ప్రసాద్, కె.రాజేష్, బి.చినబాబు, ఎస్.కె సుభాని, లీలాధర్ రాజు, సురేష్ ,జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ క్రాప్ పంటనమోదుతప్పనిసరి.. ఏవో




రాయల్ జర్నలిజం (కాకుమాను) మండల కేంద్రం కాకుమాను,
కొండపాటూరు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి కె కిరణ్ మై మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో రైతులు వేసిన పంటలు వివరాలను ఆయా ఆర్ఎస్కే లందు ఈ క్రాపు బుకింగ్ చేయించుకోవాల్సిందిగాతరువాత ఈ కేవైసీ కూడా పూర్తి చేయించుకోవాల్సిందిగా రైతులను కోరారు. శనగ , మొక్కజొన్న, మినుము, పెసర వేసిన రైతుల పొలాలను పరిశీలించారు సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. శనగ పంటలో అంతా ఇప్పుడు పూత, పిందే ఉన్న చేసిన కారణంగా పూతలో ఉన్న పురుగులకు కోరాజిన్(క్లో లాండ్రిన్ పోల్)18.5%%ష.ష% మరియు ప్రోక్లైన్, (ఇమాక్టింగ్ బెంజోడు) స్ప్రే చేసుకోవాల్సిందిగా, అంతేకాకుండా మిని ము ,పెసరలో బూడిద తెగులు ఆశిస్తుందని అది రాకుండా ఇండెక్స్ ను స్ప్రే చేసుకోవాల్సిందిగా , తెలియజేశారు, అంతేకాకుండా మన ప్రభుత్వం వారు పొలం గల ప్రతి ఒక్క రైతుకి ఒక యూనిట్ కోడ్ ను జనరేట్ చేపిస్తుందని దానివల్ల ప్రభుత్వం వారు రిలీజ్ చేసే ఫార్మర్ రిలేటెడ్, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ,పథకాలన్నీ కూడా అర్హత సాధించాలంటే ప్రభుత్వం వారు జారీ చేసే యూనికె కోడ్ ను పొందుతారని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఆయా గ్రామ వి ఏ ఏ లు పి శ్వేత కృష్ణప్రియ, షణ్ముఖ, శివ ప్రసాద్ లు,ఝావశీ% , యువ కిషోర్,ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలిచిన సీఎం సహాయనిధి

రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 11: బాపట్ల నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ఆరుగురు లబ్ధిదారులు బాపట్ల మండలం కుక్కలవారి పాలెం గ్రామానికి చెందిన మారిన రిత్విక్ కార్తికేయరెడ్డి కి రూ.3,32,996/-, అదే మండలం అడవి గ్రామానికి చెందిన పేసికం గ్రీష్మంత్ కు రూ.3,01,490/-, గుడిపూడి గ్రామానికి చెందిన గరికపాటి సత్యనారాయణ కు రూ.37,292/-, కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామానికి చెందిన టి సత్యవతి కి రూ.1,49,040/-, పిట్టలవాని పాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన ఆయిషా ఫిరోజ్ కు రూ.6,11,121/-, గౌడ పాలెం గ్రామానికి చెందిన ఉప్పల వాణి కి రూ.20,000/- లకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన



సి.ఎం.ఎఫ్.ఆర్ చెక్కులను లబ్ధిదారులకు శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం "ఆరోగ్యశ్రీ" వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందించకుండా పేదల ప్రాణలతో చెలగాటం ఆడింది, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓ వైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చులు భారం కాకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తూ వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తోందని, తెలుగుదేశం ప్రభుత్వం పేదల ప్రభుత్వం వారి ఆరోగ్యాలకు భరోసానిచ్చే మనసున్న ప్రభుత్వం అని వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.

# ఆలపాటికి మద్దతుగా నిలిచి జోరుగా ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయ నేతలు




రాయల్ జర్నలిజం(చెరుకుపల్లి) పిబ్రవరి 11: కూటమి ప్రభుత్వం బలపరిచిన ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని ఉపాధ్యాయ సంఘం నేతలు మంగళవారం చెరుకుపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు. మేరీ రోజ్ బర్డ్ స్కూల్ కి వెళ్లి ఉపాధ్యాయులు కలిసి ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్య ఓటు ఒకటికి వేసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను బలపరచవలసిందిగా కోరారు. అలాగే మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలకు వెళ్లి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కుఓటు వేయాలని ఓటు అభ్యర్థించారు. ఉపాధ్యాయ సంఘం నేతలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ఆలపాటి గెలుపుకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు కొలసాని తులసి విష్ణు ప్రసాద్, కొల్లూరు మండల తెలుగుదేశంపార్టీ నేతలు మైనేని రక్తప్రసాద్, కనగాల మధుసూదన్ ప్రసాద్, చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, మేరీ రోజ్ బర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, గూడవల్లి బాలభారతి పాఠశాల ప్రిన్సిపాల్ బృందావనం హైగ్రీ వాచార్యులు, లిటిల్ హార్డ్ హై స్కూల్ కరస్పాండెంట్ సిహెచ్ పార్థసారథి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వేసవిలో తాగు, సాగు నీటికి యద్దడి లేకుండా ప్రణాళికాయుత చర్యలు..జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 11 : రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో తాగు, సాగు నీటికి ఎటువంటి యద్దడి లేకుండా అధికారులు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వేసవి కాలానికి అవసరమైన తాగు, సాగు నీరు, రైతు విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తదితర అంశాలపై మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావనతో కలిసి రెవిన్యూ, వ్యవసాయం, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని వివిధ మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, మండల అధికారులతో మాట్లాడి ప్రస్తుత తాగు, సాగు నీటి వనరుల లభ్యత, భవిష్యత్తు అవసరాలను తెలుసుకున్నారు. అదేవిధంగా తూర్పు డెల్టా, గోదావరి డెల్టా, ఏలేశ్వరం ఆయకట్టు కింద పంటల సాగు వివరాలు, అవసరమయ్యే సాగునీరు, ప్రస్తుత నిల్వల వివరాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పగటి ఉష్ణోగ్రతలు రోజు రోజుకి పెరుగుతున్నాయని...రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో తాగు, సాగు నీటికి ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు ప్రణాళికా ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు మున్సిపాలిటీలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా



అధికారులు అవసరాన్ని ముందే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు తమ కిందిస్థాయి అధికారులు, సిబ్బందితో సంప్రదింపులు చేసి నిర్దిష్టమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించాలని...వేసవి దృష్ట్యా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ అప్రమత్తతో వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, సాగునీటి చెరువులను నీటితో నింపాలన్నారు. రబీ సాగుకు సంబంధించి ప్రధానంగా తాళ్లరేవు, కరప, పెదపూడి, కాజులూరు, ఇతర శివారు మండలాల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, సాగునీటి సంఘాల నాయకులు, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పిఠాపురం బ్రాంచ్ కెనాల్ కింద ఉన్న 32,500 ఎకరాలు, ఏలేరు రిజర్వాయర్ కింద 53,017 ఎకరాలకు ఈనెల 15 నుంచి పంతులు వారీగా సాగునీరు విడుదల చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

**ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య..**

**. జిల్లాలో ఫిబ్రవరి 28 నాటికి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి..జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునికరణ (డిజిటలైజేషన్) చేసే ఉద్దేశంతో ప్రభుత్వం రైతులకు 14 అంకెలతో కూడిన ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి) ఆధార్ కార్డు తరహాలో అందించనున్నదని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లాలో సొంత భూమి కలిగిన ప్రతి రైతుతోను ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ పూర్తి చేయించాలన్నారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాల రాయితీలు పొందాలంటే రైతులు ఈ 14 అంకెల విశిష్ట సంఖ్యను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో సొంతంగా భూమి ఉన్న ప్రతి ఒక్క రైతుకు ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా, మరింత సమర్థవం తంగా అందించాలనే ఆలోచనతో ఆంధ్రప్రదేశ్ రైతు రిజిస్ట్రీ (ఏపీఎఫ్ఆర్) ప్రక్రియ చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు వివరించారు. క్షేత్రస్థాయి అధికారులకు రైతుల వివరాలు నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టి, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఈ రైతు రిజిస్ట్రీ ప్రక్రియ ఫిబ్రవరి 28 నాటికి మొత్తం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ కె. గోపీనాథ్, ఈఈ జి.శేషగిరిరావు, ఆర్డబ్ల్యూఎస్, కాకినాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శబ్దకాలుష్యం బారినుండి మమ్మల్ని కాపాడండి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 11: రాత్రి సమయాలలో శబ్ద కాలుష్య బారి నుండి పట్టణ ప్రజలను కాపాడవలసిందిగా బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్యప్రసాద్, ఫోరంఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మంగళవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి కి విన్నవించారు. రాత్రి పది గంటల తర్వాత, ఉదయం 6 గంటల లోపు ఎలాంటి లౌడ్ స్పీకర్లకు అనుమతి మంజూరు చేయకుండా ఉండాలని వారు ఎస్పీని కోరారు. ఈ సమయంలో విపరీతమైన శబ్దకాలుష్యం వల్ల నిద్రకు దూరమై, ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రార్థన స్థలాల్లో లౌడ్ స్పీకర్ల వినియోగంపై నిషేధం విధిస్తూ గత నెలలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును వారు ఉటంకించారు. లౌడ్ స్పీకర్ల వినియోగం తప్పనిసరి మత ఆచారమేమీ కాదని కోర్టు స్పష్టం చేసినట్లు తెలిపారు. శబ్ద విస్తరణకు ఉపయోగించే ధ్వని పరికరాలపై ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. కనుక బాపట్ల జిల్లాలో కూడ ముఖ్యంగా రాత్రి వేళల్లో శబ్దకాలుష్య నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వారు విన్నవించారు. కార్యక్రమం లో ఫోరమ్ సభ్యులు గూడంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి గురికారాదు డాక్టర్ చప్పిడి



కాకినాడ రూరల్/కరప (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 11 : గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి గురికారా దని,సమతుల్యమైన ఆహారం తీసుకుని చిన్నపాటి వ్యాయామాలు కూడా చేయాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్ పర్సన్, రాష్ట్ర శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నార. కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పద్మారం అలయన్స్ క్లబ్ అధ్యక్షులు పెంకే సేవ,కోశాధికారి వీరభద్రరావు ఆధ్వర్యంలో ప్రతినెల గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ గవర్నర్ అల్లె వనం శ్రీనివాసరావు హాజరై క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలు వైద్యులను సంప్రదించి వారి సూచనల మేరకు పలు జాగ్రత్తలు తీసుకొని మంచి ఆహారాన్ని కూడా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచివాడు మృదు స్వభావి పేరా బత్తుల రాజశేఖరం పోటీ చేస్తున్నారు కావున ఓటు ఉన్న పట్టబద్రులందరూ వారిని సమర్ధించి ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఓటును చేయాలని కోరారు. కార్యక్రమంలో నులుకుర్తి వెంకటేశ్వరరావు టిడిపి మండల అధ్యక్షులు దేవు వెంకన్న,మండల మహిళా అధ్యక్షులు వెంకటలక్ష్మి, జనసేన మండల అధ్యక్షులు బండారు మురళి, ముద్రగడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బలవన్మరణానికి పాల్పడ్డ యువకుడు



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 11: ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్సై చంద్రావతి తెలిపిన వివరాల మేరకు అక్బర్ పేట లో నివాసం ఉంటున్న జల్లా వేణు (19) చదువు మధ్యలో ఆపేసి దూరవిద్య ద్వారా ఇంటర్మీడియట్ చదువుతున్నాడు.తండ్రి రమేష్ స్థానిక మున్సిపల్ హై స్కూల్లో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. వీరి స్వగ్రామం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామం. వృత్తిరీత్యా గత రెండు సంవత్సరాల నుంచి పట్టణంలో నివసిస్తున్నారు. రమేష్ ఉపాధ్యాయుడు కావడంతో యువకునికి ఇంట్లోనే పాఠాలు బోధిస్తున్నారు. మంగళవారం రమేష్ స్కూల్ కి వెళ్లగా, తల్లి ఒంగోలు కలెక్టరేట్ కార్యాలయంలో విధులకు వెళ్లగా ఎవరూ లేని సమయంలో ఇంట్లో బలవన్మరణానికి పాల్పడ్డాడు. రమేష్ పాఠశాల నుండి మధ్యాహ్నం భోజనానికి రావడంతో ఫ్యాన్ కు వేలాడుతూ విగత జీవుడై వేణు కనిపించాడు. నా మరణానికి ఎవరూ బాధ్యులు కాదు నేను చదవలేక, ఈ లోకంలో జీవించలేక నేను చనిపోతున్నాను అని సూసైడ్ లెటర్ రాసి ఉరి వేసుకోవడం జరిగిందని తెలిపారు. పంచనామా నిమిత్తం శవాన్ని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించడం జరుగుతుందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఈ నెల 13న జాబ్ మేళాకు ఏర్పాట్లు పూర్తి: సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వెల్లడి

రామచంద్రపురం (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 11 : ఈనెల 13న రామచంద్రపురం వి ఎస్ ఎం కళాశాల లో నిర్వహిస్తున్న మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం గారు వెల్లడించారు. భారత దేశంలోని ప్రముఖ ఐటీ సాఫ్ట్ వేర్ కంపెనీలో అర్హతగల నిరుద్యోగులకు ఉపాధి కల్పన ధ్యేయంగా ఈ మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. జాబ్ మేళాకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసామన్నారు. సేవే సత్యం..సేవే నిత్యం నినాదంతో ఈనెల 13న ఉదయం 9 గంటలకు జాబ్ మేళా ప్రారంభమవుతుందని, ఈ అవకాశాన్ని అర్హులైన వారు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో భారతదేశంలోని 25 ఐటీ కంపెనీలు హాజరవుతు న్నాయని అన్నారు. సుమారు 300 మందికి పైగా ఉద్యోగాలు కల్పించే దిశగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. జాబ్ మేళాకు 30 సంవత్సరాలులోపు వారు హాజరు కావాలని, ముం దుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. బీటెక్,ఎంబీఏ, ఎంసీఏ,ఉత్తీర్ణత పొందిన వారు ఈ జాబ్ మేళాకు అర్హులని అన్నారు.సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి నిరుద్యోగ రహిత రామ చంద్రపురం నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనేది మా ఫౌండేషన్ లక్ష్యమన్నారు.

# శివరాత్రికి శ్రీశైలం వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్.. రెండ్రోజులు ఉచితం, రూపాయి కట్టక్కర్లేదు



అమరావతి : శ్రీశైలం ఆలయంలో ఈనెల 19 నుంచి మార్చి 1వరకు బ్రహ్మోత్సవాలతో పాటు మ హా శి వ రా త్రి పండుగను వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనా రాయ ణరెడ్డి తెలిపారు. ఈనెల 23న ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మల్లికార్జునస్వామి, భ్రమరాంబ అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తారన్నారు. 24 నుంచి 27 వరకు భక్తులందరికీ ఉచితంగా లడ్డూ ప్రసాదం ఇస్తారని.. 25, 26 తేదీల్లో రద్దీ దృష్ట్యా టోల్ వసూళ్లను నిలిపివేస్తున్నారు.శ్రీశైలం మల్లన్న సన్నిధిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామన్నారు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో సనాతన ధర్మం, ఆగమ శాస్త్ర పండితుల ఆలోచనతో వేడుకల్ని నిర్వహిస్తామన్నారు. శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఫిబ్రవరి 23వ తేదీ సాయంత్రం 6:30 శ్రీశైల భ్రమరాంబిక సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వార్లకు ప్రభుత్వం తరుఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు.శివరాత్రి సమయంలో శ్రీశైలంలో రద్దీ ఎక్కువగా ఉంటుందని.. ఫిబ్రవరి 25, 26 తేదీలలో శ్రీశైలం టోల్ గేట్ల దగ్గర భక్తుల వాహనాలకు ఎటువంటి రుసుం లేకుండా ఉచితంగా అనుతిస్తామని ప్రకటించారు. శివరాత్రి సందర్భంగా శ్రీశైలం మల్లన్నను దర్శించుకునేందుకు అటవీ మార్గంలో వచ్చే భక్తులకు గిరిజన గ్రామాల్లో మంచి నీరు, ఆహారం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గతేడాది కంటే ఈసారి 30శాతం ఎక్కువ మంది వస్తారనే అంచనాలు ఉన్నాయన్నారు. వాహనారల రద్దీతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల కోసం పార్కింగ్ సౌకర్యాన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మల్లన్న దర్శనం తర్వాత భక్తులు సత్రాలకు వెళ్లేందుకు వీలుగా మినీ వ్యాన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.శ్రీశైలం మహాశివరాత్రి ఉత్సవాల్లో ప్రధానమైన నాలుగు రోజులు భక్తులకు ఉచితంగా లడ్డూ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తామని.. వీఐపీ దర్శన సమయాన్ని అవసరమైతే అర్ధగంట పాటు తగ్గించాలని సూచనలు చేశామన్నారు. భద్రత, పార్కింగ్, రద్దీ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. క్యూలైన్లలో ఎప్పటికప్పుడు పాలు, బిస్కట్లు, అల్పాహారం పంపిణీ చేస్తారన్నారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతి భక్తుడికీ ఉచితంగా లడ్డూ ప్రసాదం ఇస్తామని తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఘాట్ రోడ్లపై ట్రాఫిక్ డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తామని.. దోర్నాల ఘాట్ రోడ్డుకు మరమ్మతులు చేసి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు మంత్రి ఆనం.మరోవైపు ఏపీ ప్రభుత్వం ఆలయాల ఆస్తుల సంరక్షణ కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ఆలయాల ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఈవోలు, ఇతర ఉన్నతాధికారులు ఇష్టారాజ్యంగా వాడుకోవడానికి వీల్లేకుండా కఠినంగా నిబంధనల్ని అమలు చేస్తోంది. దేవాదాయశాఖ కమిషనర్ అనుమతులు లేకుండా ఎఫ్‌డీలు ఎన్‌క్యాష్ చేస్తే ఈవోతో పాటు సంబంధిత ఉన్నతాధికారులపై చర్యలు తీసుకునేలా నిబంధనలు అమల్లోకి వచ్చాయి. ఆలయాలకు సంబంధించిన ఎఫ్‌డీలను ఇకపై బ్రేక్ చేసి ఎన్‌క్యాష్ చేసేందుకు వీలు లేకుండా దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ప్రత్యేక సర్క్యులర్ జారీ చేశారు. ఈవోలే కాదు అసిస్టెంట్ కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు కూడా ఎఫ్‌డీలు ఎన్‌క్యాష్ చేయడానికి వీలు లేదు.

# సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దారుణ హత్య, అక్కడికి ఎందుకెళ్లాడు, రాత్రి ఏం జరిగింది!

విజయనగరం: విజయనగరం జిల్లాలో ఐటీ ఉద్యోగి హత్య సంచలనంగా మారింది. తాత ఊరికి వెళ్లిన యువకుడు తిరిగి వస్తూ తన ఊరి చివర శవమై కనిపించాడు. అతడ్ని హత్య చేసి రోడ్డుపై పడేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ప్రసాద్.. ఈ నెల 5న సొంత ఊరికి వచ్చాడు. ఇంతలోనే ఈ ఘటన జరిగింది.. కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో ఉన్నారు. విజయనగరం జిల్లాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దారుణ హత్య కలక లం రేపింది. తెర్లాం మండలం నెమలాకు చెందిన కోనారి సన్యాసి కుమారుడు ప్రసాద్ బెంగళూరులో ఐటీ ఉద్యోగి. ఈ నెల 7న సెలవులపై సొంత ఊరికి వచ్చాడు. ప్రసాద్ సోమవా రం బైక్‌పై తాత ఊరు బూరిపేట వెళ్లాడు. ఇంతలో ప్రసాద్ మృతదేహాన్ని రోడ్డుపై నెమలాం ఊరి చివర స్థానికులు గుర్తిం చారు.. ఆయన బూరిపేట నుంచి బయల్దేరి సొంత ఊరు నెమలాం వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు చంపి ఊరి చివర పడేసినట్లు పోలీసులు అనుమానిస్తు న్నారు. మృతుడి తలపై తీవ్ర గాయంతో పాటు శరీరంపై దెబ్బలు తగిలినట్లు గుర్తించారు.ఈ హత్య గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. డాగ్, బాంబు స్క్వాడ్ బృందాలను తీసుకొచ్చారు. ప్రసాద్ హత్యకు కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.. యువకుడి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. సోమవారం రాత్రి ప్రసాద్‌ను హత్య చేసి రోడ్డుపై పడేసి ఉంటారని అనుమానిస్తున్నారు. ప్రసాద్ ఊరికి ఎందుకు వచ్చాడు.. ఈ హత్య వెనుక ఎవరు న్నారో తేల్చే పనిలో ఉన్నారు పోలీసులు. హత్య జరిగిన తీరును పరిశీలిస్తున్నారు.. ఈ హత్యకు ప్రేమ వ్యవహారం ఏదైనా కారణమా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**విద్యార్థిని ఆత్మహత్య**

కురుపాం మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ విద్యా ర్థిని పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. గ్రామానికి చెందిన విద్యార్థిని ఓ ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువు తోంది. ఆమె రెండ్రోజుల కిందట ఇంటికి రాగా.. సోమవారం సాయంత్రం తిరిగి స్కూల్‌కు మెను తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు సిద్ధమయ్యారు. ఇంతలో బాలిక పురుగు మందు తాగింది.. వెంటనే మొండెంఖల్లు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి భద్రగిరి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయింది. బాలిక ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. బాధితులు ఒడిశాకు చెందిన వారుకాగా.. బాలిక తల్లి చనిపోవడంతో ప్రస్తుతం జిల్లాలో నివాసం ఉంటున్న చిన్నాన్న, పిన్ని దగ్గర ఉంటోంది. ఘటనపై కేసు నమోదు చేశారు పోలీసులు.

# తణుకు ఎస్సై కుటుంబానికి స్నేహితుల అండ.. రూ.45.68 లక్షల సాయం



తణుకు : ఎస్సై మూర్తి కుటుంబానికి స్నేహితులు చేయూతను అందించారు. కష్టకాలంలో అండగా నిలిచారు.. ఈ మేరకు ఆ కుటుంబానికి భారీ సాయాన్ని అందజేశారు. సత్యనారాయణమూర్తి బ్యాచ్ పోలీసులంతా కలిసి రూ.రూ.45.68 లక్షలు ఆర్థిక సాయంగా ఇచ్చారు. గత నెల 31న ఎస్సై మూర్తి తణుకు పోలీస్ స్టేషన్‌లో రివాల్వర్‌తో కాల్చుకుని ప్రాణాలు తీసుకున్న సంగతి తెలిసిందే.. ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.పశ్చిమగోదావరి జిల్లా తణుకు పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్య చేసుకున్న ఎస్సై ఆదుర్తి గంగ సత్యనారాయణమూర్తి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరానికి చెందిన సత్యనారాయణమూర్తి ఇంటికి వెళ్లి సాయాన్ని అందజేశారు. సత్యనారాయణమూర్తికి భార్య విజయలక్ష్మి, హేమాన్షి, చందన అనే ఇద్దరు కూతుర్లతో పాటుగా వృద్ధులైన తల్లిదండ్రులూ ఉన్నారు. దీంతో ఆయన కుటుంబానికి సత్యనారాయణమూర్తి బ్యాచ్ పోలీసులంతా కలిసి రూ.రూ.45.68 లక్షల ఆర్థిక సాయం అందజేశారు.పశ్చిమగోదావరి జిల్లా తణుకు రూరల్ ఎస్సై ఆదుర్తి గంగ సత్యనారాయణమూర్తి వీఆర్‌లో ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పెనుగొండ పర్యటన ఉందనే సమాచారంతో ఎస్కార్ట్ విధుల్లో చేరాలని ఆదేశాలు వచ్చాయి. ఈ క్రమంలో భీమవరం వెళ్లి సర్వీస్ రివాల్వర్ తీసుకుని గత నెల 31న ఉదయం తణుకు రూరల్ పోలీసు స్టేషన్‌కు వచ్చారు.. హడావుడిగా లోపలికి వెళ్లారు. లోపల సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకోవడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆయన తణుకు మండలం పైడిపర్రులోని పోలీస్ స్టేషన్‌కు సమీపంలో నివాసం ఉంటున్నారు. సత్యనారాయణమూర్తిని మరో జిల్లాకు వీఆర్‌లో పంపుతూ ఆదేశాలు రావడంతోనే ప్రాణాలు తీసుకున్నట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఓ కేసులో మూర్తిపై ఆరోపణలు రావడంతో.. తనకు సంబంధం లేకపోయినా వీఆర్‌కు పంపారని సన్నిహితుల దగ్గర ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.సత్యనారాయణమూర్తి ఆత్మహత్య చేసుకోవడానికి ముందు మొబైల్‌లో సహచరుడితో మాట్లాడగా.. ఆ ఆడియో బయటకు రావడంతో వైరల్ అయ్యింది. తనకు సంబంధం లేని విషయంలో ఇరికించారని.. కావాలనే ఆ ఇద్దరూ తనను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భార్య విజయలక్ష్మి, పిల్లల్ని తలచుకుంటే బాధేస్తోంది అన్నారు. తనను ఇబ్బంది పెట్టొద్దని ఆ ఇద్దర్ని ఎంతో మొత్తుకున్నా.. వారు తన జీవితాన్ని సర్వనాశనం చేశారని బాధపడ్డారు. ఎంతో సంతోషంగా ఉన్న కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేశారన్నారు. జీవితంపై ఆసక్తి లేదని... తనను మోసం చేసిన ఆ ఇద్దరూ సంతోషంగా ఉన్నారన్నారు. వీఆర్ భీమవరంలోనే కదా అని ఓపిక పట్టానని.. ఇక తనవల్ల కాదన్నారు. ఈ ఆడియో వైరల్ అయ్యింది.

# రూ.1.83 కోట్లు చెల్లించండి.. లారీ డ్రైవర్‌కు ఐటీశాఖ నోటీసులు




శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లాలో లారీ డ్రైవర్‌కు ఐటీశాఖ నుంచి ఓ నోటీసు వచ్చింది. అందులో రూ.1.83 కోట్లు చెల్లించాలని ఉంది. టెక్కలి మండలం చిల్లపేటకు చెందిన చల్లా నాగేశ్వరరావు ఈ నోటీసుపై పోలీసులకు ఫిర్యాదు చేశారరు. లారీ డ్రైవర్‌గా ఉపాధి పొందుతున్న తనకు ఇలా ఐటీ నోటీసు రావడంతో అవాక్కయ్యారు. ఏం జరిగిందని ఆరా తీస్తే అప్పుడు లారీ డ్రైవర్ సోదరుడు దీని వెనుక ఉన్నారనే అనుమానాల మొదలయ్యాయి.శ్రీకాకుళం జిల్లాలో ఓ లారీ డ్రైవర్‌కు విచిత్రమైన పరిస్థితి ఎదురైంది. ఐటీశాఖ నుంచి వచ్చిన నోటీసు రావడం.. ఏకంగా రూ.1.83 కోట్లు చెల్లించాలనడంతో అవాక్కయ్యారు. ఏం చేయాలో తెలియక పోలీసులకు ఫిర్యాదు చేసి.. ఈ నోటీసులు ఎలా వచ్చాయని ఆరా తీస్తే అప్పుడు కొంత క్లారిటీ వచ్చింది. టెక్కలి మండలం చిల్లపేటకు చెందిన చల్లా నాగేశ్వరరావు.. గత 20 ఏళ్లుగా క్వారీలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. నెలకు 20వేల నుంచి 25 వేలు జీతంగా వస్తోంది.. ఇలా జీవితం సాఫీగా సాగిపోతున్న సమయంలో ఐటీ నోటీసు రూపంలో పిడుగు నెత్తిన పడింది.ఐటీశాఖ నుంచి నాగేశ్వరరావుకు ఈ నెల 5న క్రితం ఓ నోటీసు వచ్చింది.. అందులో రూ.1.83 కోట్ల మేర చెల్లించాలని ఉంది. నాగేశ్వరరావు వెంటనే ఓ చార్టెడ్ అకౌంటెంట్ దగ్గరకు నోటీసును తీసుకెళ్లారు.. ఆయన సలహాతో వెంటనే టెక్కలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నోటీసు ఎందుకు వచ్చిందో తనకు అర్థం కాలేదంటున్నారు నాగేశ్వరరావు. తన సోదరుడు రమణతో ఆస్తి వివాదంతోనే ఈ నోటీసు వచ్చిందని అనుమానాలు వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా తాను ఎకరా 30 సెంట్ల భూమిలో వ్యవసాయం చేస్తున్నట్లు చెప్పారు. ఈ 1.3 ఎకరాల భూమి విషయంలో సోదరుడు రమణతో వివాదం ఉందన్నారు. గత ఐదేళ్లుగా ఆ భూమి కోసం తమ ఇద్దరి మధ్య వార్ నడుస్తోందని.. ఈ నోటీసుల వెనుక తన సోదరుడు రమణ ఉన్నాడని నాగేశ్వరరావు అనుమానం వ్యక్తం చేశారు. తన సోదరుడు రమణ హైదరాబాద్‌లో ఓ చార్టెడ్ అకౌంటెంట్ దగ్గర పనిచేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. శ్రీకాకుళంలో ఓ సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ కలిశానని.. ఐటీశాఖ నుంచి వచ్చిన నోటీసు ఎవరో క్రియేట్ చేసినట్లు ఆయన తనతో చెప్పారన్నారు నాగేశ్వరరావు. బెంగళూరు ఐటీశాఖ నుంచి 2024-2025కు సంబంధించిన డిమాండ్ నోటీస్ వచ్చిందన్నారు. తాను ఏడో తరగతి వరకు మాత్రమే చదువుకున్నానని.. ఈ నోటీసులు ఎలా వచ్చాయో తెలియడం లేదంటున్నారు. తన సోదరుడు రమణ కొన్నేళ్ల క్రితం ఇటుకల బట్టీ పెడదామని చెప్పి తన దగ్గర కొన్ని డాక్యుమెంట్లు తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు నాగేశ్వరరావు. తనను అడిగి వ్యక్తిగత సమాచారాన్ని తీసుకున్నారన్నారు. ఈ నోటీసులు వెనుక ఆయనే ఉండొచ్చని అనుమానిస్తున్నారు. అయితే నాగేశ్వరరావు నుంచి ఫిర్యాదు అందిందని.. వివరాలను పరిశీలిస్తున్నామన్నారు పోలీసులు. దీనిపై ఐటీశాఖ నుంచి ఎలాంటి స్పందన లేదంటున్నారు. సాధారణ లారీ డ్రైవర్‌కు ఇలా రూ.1.83 కోట్లు చెల్లించాలని నోటీసులు రావడం ఆసక్తికరంగా మారింది.. ఈ నోటీసుల్ని నిజంగానే ఐటీ అధికారులు పంపించారా.. నాగేశ్వరరావు అనుమానిస్తున్నట్లుగా తన సోదరుడు పంపారా అనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

# ఆంధ్రప్రదేశ్‌లో రూ.96 కోట్ల భారీ పరిశ్రమ.. ఆ జిల్లాలో 10వేల ఎకరాల భూసేకరణ, ఆ ప్రాంతానికి మహర్దశ



అమరావతి : ఏపీలో బీపీసీఎల్ భారీ పరిశ్రమను ఏర్పాటు చేయబోతోంది. ఏకంగా రూ.96వేల కోట్ల పెట్టుబడులతో రిఫైనరీని ఏర్పాటు చేయబోతోంది.. నెల్లూరు జిల్లా రామాయపట్నం సమీపం లోనే ఈ రిఫైనరీ రాబోతోంది. ఈ క్రమంలో జిల్లాలో అధికారులు భూ సేకరణపై ఫోకస్ పెట్టారు.. భవిష్యత్ అవసరాలను గమనించి ఏకంగా 10వేల ఎకరాలను సేకరించాలని భావిస్తున్నారు. రిఫైనరీకి మాత్రం 6వేల ఎకరాలు అవసరం ఉంటుందని అంచనా వేస్తున్నా రు.ఆంధ్రప్రదేశ్‌లో రూ.96వేల కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ (భారత్ పెట్రోలియం కార్పొరేషన్) భారీ రిఫైనరీ ఏర్పాటు చేయబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల రాజ్యసభలో కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ కీలక ప్రకటన చేశారు. నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్టు సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రామాయపట్నం సమీపంలోని తీరంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. భూ కేటాయింపులపై కసరత్తు జరుగుతోంది.. ఈ పరిశ్రమను దాదాపు ఆరు వేల ఎకరాలు కావాలని అంచనా వేశారు. అయితే ఆ ప్రాంతంలో పారిశ్రామిక అవసరాల కోసం 9వేల ఎకరాలను ఇప్పటికే సేకరించారు.బీపీసీఎల్ కూడా అక్కడికే వస్తుండటంతో.. తాజాగా మరో పదివేల ఎకరాల సేకరణపై ఫోకస్ పెట్టారు. అందుకు తగిన విధంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.. గుడ్లూరు మండలం చేవూరులో ఉన్న దాదాపు 677 ఎకరాల సేకరణకు డిక్లరేషన్ ప్రకటించారు. ప్రభుత్వం భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా భూ సేకరణ చేస్తోంది.. ఓ వైపు రామాయపట్నం పోర్టు కొనసాగుతుండగానే ఇండోసోల్ బీపీసీఎల్ రిఫైనరీలు కూడా ఏర్పాటవుతున్నాయి. ఆ చుట్టుపక్కల మరికొన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉండటంతో.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం భూసేకరణ చేస్తోంది.నెల్లూరు జిల్లా పరిధిలోని కందుకూరు నియోజకవర్గంలో ఉన్న గుడ్లూరు, ఉలవపాడు మండలాల సమీపంలో భారీగా భూములు ఉన్నాయి. రామాయపట్నం పోర్టు, దగదర్తి విమానా శ్రయం, రైల్వేలైను, నేషనల్ హైవే ఉండటం కలిసొస్తుంది అంటు న్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు పలు సంస్థలు ముందు కొస్తున్నాయి అంటున్నారు. అందుకే ముందుగానే రుద్రకోట, కర్లపాలెం, చేవూరు, రావూరు, సాలిపేట, చెన్నాయపాలెం, మొండివారి పాలెలం గ్రామాల్లో భూమిని సేకరిస్తున్నారు. మొత్తం 10వేల ఎకరాల భూమిని సిద్ధం చేసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్, అధికారులు రామాయపట్నంతో పాటుగా ఆ పక్కన ఉండే చాకిచర్ల, తెట్టులో భూమిని సేకరించాలని భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్న రిఫైనరీ.. దేశంలోనే అత్యంత ఖరీదైన ఆయిల్ రిఫైనరీ అని చెబుతు న్నారు. అంతేకాదు పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఏటా 9 మిలియన్ టన్నుల సామర్థ్యం గల ఆయిల్ రిఫైనరీ కం పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఇది. ఈ రిఫైనరీ మొత్తం ఎంత వ్యయం అవుతుం దనే అంచనా వచ్చాక 48 నెలల్లో నిర్మాణం పూర్తి చేసి వినియో గంలోకి తీసుకురా వాలని భావిస్తున్నారు. ఇప్పటికే ముంబై, కొచ్చి, మధ్యప్రదేశ్‌లో ఈ రిఫైనరీలను ఏర్పాటు చేయగా.. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగోది ఏర్పాటు చేయబోతున్నామని ఆ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు.

# సనాతన సంప్రదాయాన్ని పరిరక్షించడంలో వనవాసి సమాజం కీలక పాత్ర పోషిస్తుంది: దత్తాత్రేయ జీ

న్యూఢిల్లీ : సనాతన హిందూ సంప్రదాయాన్ని పరిరక్షించడంలో వనవాసి సమాజం కీలక పాత్ర పోషించింది. ఈ జ్ఞానం, సంస్కృతి సంప్రదాయాన్ని ప్రోత్సహించడానికి, గిరిజన ప్రాంతాల సాధువులు మరిన్ని ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్కార్యవాహ (ప్రధాన కార్యదర్శి) దత్తాత్రేయ హొసబాలే ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహా కుంభ్‌లో ఆల్ ఇండియా వనవాసి కళ్యాణ్ ఆశ్రమం నిర్వహించిన వనవాసి సమాజ సాధువుల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలే జీ ముఖ్య మార్గదర్శిగా పాల్గొన్నారు. వనవాసి సాధువుల సమావేశంలో, కళ్యాణ్ ఆశ్రమ జాతీయ అధ్యక్షుడు సత్యేంద్ర సింగ్ జీ, గంగాధర్ జీ మహారాజ్, దాదు దయాళ్ జీ పాల్గొన్నారు.వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ఫిబ్రవరి 6 నుండి 10 వరకు ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్‌లో ఒక గొప్ప సాధువుల సమావేశం నిర్వహించింది. ఈ చారిత్రాత్మక సమావేశంలో దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 25 వేల మంది వనవాసి సాధువులు హిందూ మతం, సంస్కృతి, సంప్రదాయాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. దేశవ్యాప్తంగా 12 కోట్ల గిరిజన సమాజం మతం-సంస్కృతి-సంప్రదాయాలను కాపాడటంతో పాటు, అఖిల భారత అటవీ సంక్షేమ ఆశ్రమం గిరిజన రంగంలో వివిధ సేవా కార్యకలాపాలను నిర్వహించింది. గత కొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా జరిగే వివిధ కుంభమేళా ఉత్సవాల్లో గిరిజన సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి కళ్యాణ్ ఆశ్రమం నిరంతరం ప్రయత్నిస్తోంది. నాసిక్, ఉజ్జయిని, ప్రయాగ్‌రాజ్ వంటి కుంభమేళాలలో గిరిజన సమాజం పెద్ద సంఖ్యలో పాల్గొంటోంది.ఈ సందర్భంగా దత్తాత్రేయ జీ మాట్లాడుతూ.. నేడు హిందూత్వం, భారతీయ, సనాతన సంప్రదాయాలు విదేశీ భావజాలం రుద్దడం, మతమార్పిడి సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయని అన్నారు.

ఈ ఇబ్బందులను ఎదుర్కొంటూ, గిరిజన సాధువులు మారుమూల అటవీ ప్రాంతాలలో అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. వారి కృషి వల్లనే నేడు హిందూ మతం సజీవంగా ఉంది. రాబోయే కాలంలో, పర్యావరణం, పరిశోధన, విద్య, సంస్కృతి, మతపరమైన మేల్కొలుపు, సేవ ద్వారా గిరిజన సమాజంలో అవగాహన కల్పించడం ద్వారా మన సమాజ ఐక్యత, ఉనికిని కాపాడుకోవడానికి మరిన్ని ప్రయత్నాలు అవసరమని దత్తాత్రేయ జీ అన్నారు. కళ్యాణ్ ఆశ్రమం ఈ దిశలో పనిచేస్తోంది. అందుకే శ్రీ హొసబాలే చివరకు గిరిజన ప్రాంతంలోని అన్ని సాధువులు, ఋషులు కళ్యాణ్ ఆశ్రమానికి మద్దతు ఇవ్వడం ద్వారా ఈ శాశ్వత సంస్కృతిని బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి 77 గిరిజన వర్గాలకు చెందిన 25వేల మంది సాదువులు, మహంతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సాధువులలో కొందరు గిరిజన ప్రాంతాలలో పనిచేసేటప్పుడు ఎదుర్కొన్న సవాళ్లు, పరిస్థితుల గురించి తమ అనుభవాలను పంచుకున్నారు. కళ్యాణ్ ఆశ్రమ జాతీయ అధ్యక్షుడు సత్యేంద్ర సింగ్ జీ, సెయింట్ కాంగ్రిగేషన్ పరిచయం చేశారు. దేశంలోని గిరిజన ప్రాంతాలలో వారి గిరిజన సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికి వివిధ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాలను అడ్డుకోవడానికి, సాదువులు, ఋషులు ముందుకు వచ్చి ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని శ్రీ సత్యేంద్ర సింగ్ జీ అన్నారు. ఇదిలావుండగా, ఈ సమావేశానికి హాజరైన దత్తాత్రేయ హొసబాలే జీని ఘనంగా సత్కరించారు. సాదువులు, ఋషులందరినీ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ కుంభమేళా కమిటీ బహుమతులు ఇచ్చి సన్మానించింది.

# వల్లభనేని వంశీ సహా 88 మందికి భారీ ఊరట-టీడీపీకి బిగ్ షాక్..!

అమరావతి :ఏపీలో గత ఎన్నికలకు ముందు జరిగిన గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సహా 88 మందికి భారీ ఊరట లభించింది. అప్పట్లో టీడీపీ ఆఫీసుపై దాడి చేశారంటూ వల్లభనేని వంశీతో పాటు మొత్తం 88 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు విచారణ తుది దశకు చేరుకుందని భావిస్తున్న తరుణంలో ఫిర్యాదు దారు అయిన టీడీపీ ఆఫీసు ఆపరేటర్ సత్యవర్ధన్ భారీ ట్విస్ట్ ఇచ్చాడు.అప్పట్లో గన్నవరంలో టీడీపీ ఆఫీసుపై వల్లభనేని వంశీ ప్రోత్సాహంతో విజయవాడ నుంచి వచ్చిన వైసీపీ నేతలతో పాటు స్థానిక నేతలు కూడా దాడికి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై టీడీపీ ఆఫీసులో పనిచేస్తున్న సత్యవర్ధన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరిపై అట్రాసిటీ కేసు సహా పలు కేసులు నమోదు చేశారు. ఈ దెబ్బకు వంశీ అమెరికాకు వెళ్లినపోయినట్లు ప్రచారం జరుగుతోంది. మిగతా నిందితులు మాత్రం కోర్టు విచారణలకు హాజరవుతున్నారు. ఈ తరుణంలో కేసు యూటర్న్ తీసుకుంది.ఈ కేసులో అప్పట్లో వైసీపీ నేతలపై ఫిర్యాదు చేసిన గన్నవరం టీడీపీ ఆఫీసు ఉద్యోగి సత్యవర్ధన్ తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారు. అప్పట్లో తనను సాక్షిగా పెట్టి కేసు నమోదు చేశారని, సంతకం తీసుకున్నారని ఆయన నేరుగా ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో మెజిస్ట్రేట్ వద్దకు వచ్చి వాంగ్మూలం ఇచ్చారు. తనకూ ఈ కేసుతో సంబంధం లేదని తేల్చిచెప్పేశారు. అసలు ఆ దాడి జరిగినప్పుడు తాను అక్కడ లేనని కూడా సత్యవర్ధన్ తేల్చేశారు. దీంతో పాటు తనకు పోలీసుల రక్షణ కల్పించాలని, ఈ ఫిర్యాదును వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు.

దీంతో ఇవాళ కోర్టు తన నిర్ణయం వెల్లడించనుంది.మరోవైపు గన్నవరం టీడీపీ ఆఫీసుపై వైసీపీ హయాంలో దాడి జరిగినా అప్పట్లో కేసు నమోదు చేసిన పోలీసులు కీలక నిందితుల్ని మాత్రం అరెస్టు చేయలేదు. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పక్కాగా ఈ కేసు నమోదు చేసింది. ఈ కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు కావడం తథ్యమని టీడీపీ నేతలు భావించారు. కానీ ఇప్పుడు ఫిర్యాదు దారే యూటర్న్ తీసుకోవడంతో వంశీ సహా 88 మంది బయటపడే అవకాశం ఉంది. అదే సమయలో టీడీపీకి భారీ షాక్ తప్పడం లేదు.

# అద్భుతం.. శేషాచలంలో కలివి కోడి జాడ దొరికిందోచ్..



అమరావతి : శేషాచలం. దట్టమైన అటవీ ప్రాంతం. తూర్పు కనుమల్లో అంతర్భాగం. అంతే కాదు విభిన్నమైన జంతు జాతులు, అరుదైన వృక్ష సంపదకు నిలయం. ఇలాంటి ప్రాంతంలో అత్యంత అరుదైన కలివి కోడి జాడ వెలుగులోకి వచ్చింది. శేషాచలం అటవీ ప్రాంతంలో కలివి కోడి (జార్డెన్స్ కోర్సర్) ఆవాసం ఉన్నట్లు తిరుపతిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ నిర్వహించిన బర్డ్ అట్లాస్-2 వేడుక బయట పెట్టింది. మూడు రోజుల క్రితం ఐఐటి, ఐసర్, తిరుపతి నేచర్ సొసైటీ, తిరుపతి అడ్వెంచర్ ట్రెక్కర్స్ సంయుక్తంగా నిర్వహించిన తిరుపతి బర్డ్ అట్లాస్ వేదికలో దీనిపై చర్చ జరిగింది. ఆంధ్ర బర్డర్స్ మీట్ కలివి కోడి ఆవాసం, లభించిన ఆనవాళ్లను బయట పెట్టింది. ఈ విషయాన్ని ఐసర్ పరిశోధన శాస్త్రవేత్త వీరల్ జోషి బర్డ్ అట్లాస్‌లో స్పష్టం చేశారు.తాజాగా శేషాచలం అటవీ ప్రాంతంలో కలివి కోడి ఆవాసంపై స్పష్టమైన ఆధారాలు ఉన్నట్లు గుర్తించారు. వేర్వేరుగా మొత్తం 6 ప్రాంతాల్లో ఆధారాలు దొరికాయని, మరో 12 ప్రాంతాల్లో కలివి కోడి తిరిగిన ఆనవాళ్లు గుర్తించామని వివరించారు. రాత్రి వేళల్లో మాత్రమే కనిపించే కలివి కోడి పాదల్లో దాగి ఉంటుందని చెబుతున్నారు. పైకి ఎగరలేని పక్షి జాతి కలివి కోడిని అరుపులు, పాద ముద్రలు ఆధారంగా గుర్తిస్తారు. అరుదైన పక్షి జాతి కలివి కోడి ఉనికిని కనుగొనే ప్రయత్నంలో శాస్త్రవేత్తల పరిశోధన కొనసాగుతోంది. 2005 లోనే శేషాచలం ప్రాంతంలో కలివి కోడిని ఎన్‌సీఎఫ్ సంస్థ పరిశోధన శాస్త్రవేత్త జగన్ ఈ పక్షిని తన కెమెరాలో బంధించారు.

కలివి కోడి గురించి ఆసక్తికర విషయాలు. ఇది కంజు పిట్టలా కనిపించినా పరిమాణంలో దాని కన్నా పెద్దగా ఉంటుంది. కలివి కోళ్లు గులకరాళ్లను సేకరించి వాటి మధ్యలో గుడ్లు పెడతాయి.మెడలో వెండి గొలుసులు వేసుకున్నట్లుగా రెండు తెల్లటి చారలు ఉంటాయి. ఇవి ముదురు గోధుమ రంగు, పొడవాటి కాళ్లు కలిగి ఉంటాయి. వీటి ఆవాసం ముళ్ల పొదలు. పగటిపూట నిద్ర, రాత్రి ఆహార అన్వేషణ వీటి ప్రత్యేక లక్షణం. . దీని కూత 'ట్వీక్ టూ, ట్వీక్ టూ' అన్నట్లుగా ఉండి.. 200 మీటర్ల దూరం వరకు వినిపిస్తుందట.

# రూ. 36 లక్షలు చెల్లించి మరణం కొని తెచ్చుకున్న పంజాబీ యువకుడు..!



న్యూఢిల్లీ : స్వదేశంలో అపారమైన అవకాశాలున్నా సరే యువతలో అగ్రరాజ్యంపై క్రేజ్ పెరుగుతోంది. డాలర్ కలలు.. అక్కడ చదివితేనే భవిత అదే. భూతల స్వర్గమనే భ్రమలో.. ఎన్నో తిప్పలు పడి, అప్పులు చేసి మరి పిల్లలను అమెరికా పంపిస్తున్నారు తల్లిదండ్రులు. సక్రమ మార్గమా..? అక్రమ మార్గమా చూడకుండా అమెరికాలో అడుగు పెట్టడమే లక్ష్యంగా యువత పరుగులు పెడుతోంది.ఈ క్రమంలోనే అమెరికా వెళ్లే ప్రయత్నంలో పంజాబ్‌కు చెందిన మరో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ యువకుడు అమెరికాకు చట్టవిరుద్ధంగా డాంకీ రూట్ ద్వారా చేరుకోవడానికి ప్రయత్నించిన చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలోని రామ్‌దాస్ పట్టణానికి చెందిన 33 ఏళ్ల గురుప్రీత్ సింగ్ గ్వాటెమాల సమీపంలో గుండెపోటుతో అక్కడికక్కడే మరణించాడు. అతను ఆరుగురు సోదరీమణులకు ఏకైక సోదరుడు. అతనితో పాటు ప్రయాణిస్తున్న ఒక యువకుడు ఈ సంఘటన గురించి ఫోన్ ద్వారా కుటుంబసభ్యులకు సమాచారం అందించాడు. దీంతో ఆ కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. గురుప్రీత్ సింగ్ మూడు నెలల క్రితం ఒక ఏజెంట్‌ను సంప్రదించి, అమెరికాకు వెళ్లేందుకు రూ.36 లక్షలకు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు.ఆ ఏజెంట్ అతన్ని డాంకీ రూట్ ద్వారా అమెరికాకు తీసుకెళ్తానని వాగ్దానం చేశాడు. గురుప్రీత్ విదేశాల్లో పని చేయడం ద్వారా తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని కోరుకున్నాడని అతని కుటుంబం చెబుతోంది. తన ప్రయాణంలో, అతను గ్వాటెమాల చేరుకున్నప్పుడు, అతనికి అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. అక్కడ ఉన్న ఇతర ప్రయాణీకులు అతన్ని కాపాడటానికి ప్రయత్నించారు. కానీ ఫలితం లేకపోయింది. అతనితో పాటు ప్రయాణిస్తున్న ఒక యువకుడు అమృత్‌సర్‌లోని యువకుడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఈ విచారకరమైన వార్త చెప్పాడు. గురుప్రీత్ సింగ్ గతంలో విదేశాల్లో నివసించాడు. ఆరు సంవత్సరాల క్రితం అతను వర్క్ పర్మిట్‌తో యునైటెడ్ కింగ్‌డమ్ వెళ్ళాడు. అతను కొన్ని సంవత్సరాలు పంజాబ్‌లో పనిచేసిన తర్వాత ఇటీవలే అమెరికాకు వెళ్లేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాడు.తన సోదరీమణుల వివాహాల కోసం ఎక్కువ డబ్బు సంపాదించాలని అమెరికా వెళ్లాలని గురుప్రీత్ నిర్ణయించుకున్నాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. గురుప్రీత్ కుటుంబం ప్రకారం, అతని ఆర్థిక పరిస్థితి బాగా లేదు. అతను కుటుంబానికి ఏకైక ఆధారం. ఇప్పుడు అతని మరణంతో ఆ కుటుంబం పూర్తిగా ఛిన్నాభిన్నమైంది. మరోవైపు, గురుప్రీత్ మృతదేహాన్ని భారతదేశానికి తీసుకురావడానికి సహాయం చేయాలని, తద్వారా ఆయన అంత్యక్రియలు నిర్వహించవచ్చని కుటుంబ సభ్యులు కేంద్ర ప్రభుత్వానికి, పంజాబ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా, పంజాబ్ నుండి చాలా మంది యువకులు డాంకీ రూట్ ద్వారా అమెరికా, కెనడా, యూరప్ దేశాలకు వెళ్ళడానికి ప్రయత్నిస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. డాంకీ రూట్ ద్వారా ప్రజలు మొదట దుబాయ్, టర్కీ, బ్రెజిల్, కొలంబియా లేదా మెక్సికో వంటి దేశాలకు చేరుకుంటారు. అక్కడి నుండి వారు అడవులు, ప్రమాదకరమైన మార్గాల ద్వారా అమెరికా సరిహద్దును దాటడానికి ప్రయత్నిస్తారు. గత కొన్ని నెలలుగా, ఈ ప్రాణాంతక ప్రయాణంలో పంజాబ్‌కు చెందిన యువకులు ప్రాణాలు కోల్పోయిన అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. అమెరికా, మెక్సికో సహా ఇతర దేశాల ప్రభుత్వాలు కూడా అక్రమ వలసలపై కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఈ కారణంగా ఈ మార్గం ఇప్పుడు మరింత ప్రమాదకరంగా మారింది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. అక్రమ వలసలపై సీరియస్ యాక్షన్ మొదలుపెట్టారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద డీపోర్టేషన్ ఆపరేషన్ చేపట్టి అక్రమ వలసదారుల్లో వణుకు పుట్టిస్తున్నారు. ఉపాధి కోసం కొందరు.. శరణార్థులుగా మరికొందరు.. అగ్రరాజ్యంపై మోజుతో ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అమెరికాలో అక్రమంగా అడుగుపెట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. అయితే.. ఇలా అమెరికాలోకి ఎంటర్ అయ్యేందుకు అక్రమ మార్గాలను ఎంచుకుంటారు కొందరు వలసవాదులు. ఈ నేపథ్యంలోనే కఠినంగా వ్యవహరించాలని ట్రంప్ సర్కార్ నిర్ణయించింది.

# కూటమి సర్కార్‌కు 8 నెలలు- ప్రజలు ఎందుకు గెలిపించారో వివరించిన చంద్రబాబు




అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. సంక్షేమం-అభివృద్ధికి అదిక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రమంలో ఆదాయ వనరులను పెంచుకోవడం, సంపదను సృష్టించడానికి అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటోంది.

**ప్రత్యేకంగా సమావేశం..**

ఈ క్రమంలో చంద్రబాబు తాజాగా అన్ని మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్ర కింజరాపు అచ్చెన్నాయుడు సహా అన్ని శాఖల మంత్రులు ఇందులో పాల్గొన్నారు. రోజంతా సాగే సమావేశం ఇది. సాయంత్రం 6 గంటల వరకు ఉంటుంది.

**జీఎస్టీ వసూళ్లు, బడ్జెట్ కేటాయింపులు..**

రెండు సెషన్లుగా దీన్ని విభజించారు. మొదటి సెషన్‌లో ఫైళ్ల క్లియరెన్స్, నానాటికీ దిగజారుతున్న జీఎస్టీ వసూళ్లను పెంచుకోవడం, ఆదాయ వనరుల గుర్తింపు, నిధుల సమీకరణ.. వంట అంశాలపై మంత్రులు, కార్యదర్శులు చర్చిస్తారు. రెండో సెషన్‌లో కేంద్ర బడ్జెట్, రాష్ట్రానికి జరిగిన కేటాయింపుల అంశాన్ని అజెండాగా చేర్చారు.

**ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ..**

ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఆరంభం కానున్న నేపథ్యంలో- బడ్జెట్ రూపకల్పనపైనా చర్చ ఉంటుంది. మంత్రులు తమ ప్రాధాన్యతల గురించి వివరించే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఈ సందర్భంగా ఆయా శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు.

**93 శాతం స్ట్రైక్ రేట్..**

ఈ భేటీని ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. రేపటితో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతుందని గుర్తు చేశారు. అయిదు సంవత్సరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం తిరోగమించిందని, అందుకే అప్పటి ప్రభుత్వాన్ని, పరిపాలనను ప్రజలు అంగీకరించలేదని అన్నారు. తమపై విశ్వాసం ఉంచి భారీ 165 నియోజకవర్గాల్లో గెలిపించారని వ్యాఖ్యానించారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించామని చెప్పారు.

**ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి..**

ప్రతిసారీ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఎదురవుతుంటుందని, ఇప్పుడు మాత్రం ఒకటి రెండు కాదని, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోన్నామని చంద్రబాబు అన్నారు. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన తొలి రోజుల్లోనే వివిధ శాఖలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామని గుర్తు చేశారు.

**అనేక వ్యవస్థలు నిర్వీర్యం**

గత అయిదు సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో అనేక వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని వ్యాఖ్యానించారు. వాటన్ని ంటినీ గాడిలో పెట్టడానికే ప్రజలు అధికారం ఇచ్చారని చంద్ర బాబు పేర్కొన్నారు. ఈ ఏడు నెలల పరిపాలనలో అదే చేశామని వివరించారు. పాలనను గాడిలో పెట్టడానికి ప్రయత్నిస్తోన్నామని చెప్పారు.

**90కి పైగా సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌లు**

కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, ఇతర స్పాన్సర్డ్ స్కీమ్ లను అనుసంధానం చేసుకుంటోన్నామని చంద్రబాబు వివరించారు. దాదాపుగా 90కి పైగా సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌లు ఉంటే వాటి నిధులన్నింటినీ కూడా గత ప్రభుత్వం మళ్లించిందని విమర్శించారు. ఇప్పుడు వాటన్నింటినీ సరి చేయాలనే ఉద్దేశంతో ప్రజలు తమకు అధికారాన్ని అప్పగించారని, అధికార యంత్రా ంగంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించుకోవాలని సూచించారు.

# Resignation long overdue

N Biren Singh's resignation as Manipur Chief Minister marks the end of a turbulent tenure but the challenges remainThe adage 'better late than never' fits perfectly in describing the resignation of Manipur Chief Minister N Biren Singh, who stepped down ahead of the State budget session. His resignation comes after nearly two years of ethnic violence in the northeastern state. His resignation came amid mounting pressure from his own party MLAs, and escalating ethnic tensions between the Meitei and Kuki communities. The ethnic conflict in Manipur, which began in May 2023, has resulted in the deaths of hundreds of people and the displacement of over 60,000 individuals. The violence has been primarily between the Meitei community, which constitutes the majority in the Imphal Valley, and the Kuki-Zo tribal groups residing in the hill districts. The conflict has been attributed to disputes over economic benefits and job quota. Within the State BJP unit, dissent had been brewing for months and pressure building to oust Singh. Several party MLAs from the state had reportedly approached the central leadership seeking Singh's replaceme nt.The situation reached a tipping point ahead of the Budget session of the Manipur Assembly which was scheduled to begin on February 10, 2025. Dissident MLAs were prepared to support a no-confidence motion that the opposition Congress party was likely to move. Faced with the possibility of losing the government's majority, the BJP's central leadership withdrew its support for Singh, leading to his resignation. Singh's resignation opens a new chapter for Manipur, but significant challenges still remain. Indeed, the people of Manipur have suffered a lot in last two years and many precious lives have been lost. In fact this resignation is late by months if not by a year. The Central Government should have ensured that the State apparatus was working well and showing results but that did not happen and despite his mishandling of the situation he continued in the office. Now the immediate task for the incoming leadership will be to restore peace and foster reconciliation between the Meitei and Kuki communities. The state administration must address the root causes of the conflict and implement inclusive policies that ensure equitable development and representation for all communities will be essential. Additionally, the new leadership must focus on rehabilitating displaced individuals and rebuilding infrastructure damaged during the violence. Ensuring justice for victims and holding perpetrators accountable will be vital steps toward healing and preventing future conflicts. The Central government's role will be pivotal in supporting Manipur's journey toward peace. Providing adequate resources, facilitating dialogue among stakeholders, and ensuring that security forces act impartially will be necessary to create an environment conducive to reconciliation. While N Biren Singh's resignation marks the end of a tumultuous period in Manipur's politics, the path to lasting peace and development will require concerted efforts from the new state leadership, the central government and the communities them-

# Budget effect: Key reforms to strengthen MSME and drive growth

The Budget 2025 introduces transformative measures—including enhanced credit guarantees, the ME-Card initiative, BharatTradeNet— to empower MSME NThe Micro, Small and Medium Enterprises (MSME) sector, the backbone of the Indian economy, plays a crucial role in India's socio-economic development by contributing significantly to employment, industrial production, and exports. Spanning across diverse industries, including agribusiness, manufacturing, retail and services, the MSME sector fosters entrepreneurship, innovation and growth. According to the Ministry of MSME, the sector comprises over 63 million enterprises, out of which 39 million are micro-enterprises.This sector accounts for 30 per cent of the country's GDP and contributes around 45 per cent to India's total exports. In the fiscal year ending September 2024, the sector added 11 million jobs bringing total employment to about 121 million from 110 million in the previous fiscal. It is projected that the MSME sector will grow to USD 1 trillion by 2028 providing immense and diverse opportunities across industries and supply chain systems.However, despite its significance, MSMEs in India are plagued by multiple challenges, such as inadequate infrastructure, regulatory and compliance burden, gaps in policy implementation, limited credit access, technological lag and digital illiteracy, delays in payments and cash flow problems, lack of skilled workforce, sustainability challenges and limited market reach.To boost sectoral competitiveness and address these issues, the Union Budget 2025 introduced several reforms and policy measures designed to simplify regulations, promote digitalisation, ease financial constraints, enhance export promotion and support technological upgradation. Some Budget highlights are as follows:

Increase in Credit Guarantee cover

The Government has also doubled the Credit Guarantee cover for MSMEs. A credit Guarantee Scheme is a financial support mechanism created for MSMEs to access credit without the need for collateral. Under this scheme, the Government reduces the risk associated with lending to MSMEs by providing a guarantee. In Budget 2025, the credit guarantee cover for micro and small enterprises has increased to Rs 10 crore from an existing limit of Rs 5 crore. Similarly, for start-ups, this cover has increased to Rs 20 crore.In addition, to boost global competitiveness, reporting MSMEs are now eligible for term loans up to Rs 20 crore.



ME-Card: Credit cards for MSMEs

To provide financial elbow-room to small businesses, Government has introduced a dedicated credit card for micro enterprises on the Udyam portal. With a credit limit of Rs 5 lakhs, this initiative will be helpful to small businesses in improving liquidity and managing their working capital requirements. Supporting inclusive entrepreneurshipTo promote inclusive entrepreneurship and enhance participation of underrated communities in businesses, the Government has introduced a new financial inclusion scheme to provide targeted term loans of up to Rs 2 crore over the next five years to 5 lakh first-time women, Scheduled Caste (SC), and Scheduled Tribe (ST) entrepreneurs. This step in trying to create inclusive growth by empowering diverse entrepreneurs is a much-needed step to strengthen the MSME sector. Revision of MSME classification for continued benefits.The criteria for classification of MSMEs has been enhanced. The investment threshold has been raised by 2.5X and turnover threshold by 2X to allow fast growing businesses to continue enjoying MSME benefits like tax incentives and priority sector lending. This move is likely to improve economic resilience, boost employment and strengthen global competitiveness.

BharatTradeNet (BTN): Streamlining trade processes Bharat TradeNet (BTN), a unified public platform for MSMEs, will be introduced by the government to integrate export documentation, financing solutions, and logistics, reducing trade complexities and making Indian MSMEs more competitive in global markets, thereby strengthening the digital ecosystem Introduction of National Manufacturing Mission The Union Budget 2025 introduced the National Manufacturing Mission which is an initiative aimed at boosting India's manufacturing sector across MSMEs by helping reduce operational expenses, boosting innovation, technological adoption and market expansion, improving manufacturing capabilities and competitiveness, and developing skilled workforce.Although Budget 2025 presents several notable steps supporting MSMEs, certain gaps still need to be addressed.

1. Complex Compliance and Regulatory Environment

Continued struggles with multiple compliances like GST filings, labour laws, and environmental clearances, is one of the major reasons for MSMEs not reach their growth potential. Simplifying regulatory environment and providing single-window clearance system for MSMEs can go a long way in strengthening MSMEs.

2. Export incentives and global integration:

With government taking a step in the right direction with BharatTradeNet (BTN) for export-oriented MSMEs, it can also look at addressing high logistics costs and tariff barriers. Export incentives, similar to that offered in countries like China and Vietnam, and further assistance to increase bilateral trade agreements with more countries can help MSMEs to gain access to global markets and become competitive.

3. Technology and Digital Adoption Gaps:

Although the emphasis in Budget 2025 was on technology upgradation, the initiative will take wings if governments invests in digital training programs and incentivise or subsidise technology infrastructure.

4. Access to credit and the challenge of last-mile financial inclusion:

For MSMEs, especially in rural areas access to formal credit is till elusive due to lack of awareness and complexity of the process.The ME-card initiative aims to enhance credit access to manage their finances effectively, but its success depends on effective outreach and simplified application processes. To further enhance digital lending solutions and improve last-mile credit access, collaboration with fintech companies could be a solution.

5. High Cost of Credit and Delayed Payments: Efforts to increase the cover under the credit guarantee scheme may not be effective till the interest rates on MSME loans remain high. Making loans cheaper with lower interest rates can help MSMEs utilise this scheme better for their growth. A framework to incentivise large corporations for paying MSMEs on time can go a long way to ensure timely payments to MSMEs in turn increasing their liquidity.

Conclusion:The Union Budget 2025 introduced several transformative reforms for MSMEs, focusing on manufacturing growth, credit accessibility, digitalisation and export facilitation. Initiatives like the ME-Card, enhanced credit guarantee, BharatTradeNet, National Manufacturing Mission, and expansion of SIDBI are some of the schemes to provide a strong foundation for MSME expansion and employment generation. However, to enhance the effect of the proposed reforms, the government must address several challenges that plague the MSME sector in India and focus on easing the regulatory framework, gaps in technology adoption, high credit costs, limited access to credit, delayed payments, and global trade barriers.

By effective implementation of the proposed reforms and relevant policies, India can realise the full potential of its MSME sector and drive continued economic growth and development.

# When teacher fails the students

A struggling teacher can hinder a student's motivation and academic growth, sometimes permanently The question of whether a teacher's underperformance affects students more than teachers themselves is a complex one. While it may seem that underperforming teachers primarily bear the consequences of their shortcomings such as poor evaluations, job insecurity, and professional stagnation there is significant evidence to suggest that their underperformance also has a profound and lasting impact on students. However, the extent of this impact depends on multiple factors, including the school environment, student resilience and administrative interventions.While effective teaching is undoubtedly beneficial, some argue that teacher underperformance has minimal impact on students due to various compensatory factors such as student resilience, external learning resources, peer support, and the overall educational environment. Although it is sometimes argued that learners can still learn despite ineffective teaching, research suggests that a teacher's performance plays a crucial role in student outcomes.Underperforming teachers whether due to lack of subject knowledge, ineffective instructional methods, or poor classroom management can hinder student learning, motivation, and overall academic achievement. Research studies also show that learners with such teachers for consecutive years are more likely to experience learning gaps that persist throughout their education. Moreover, these teachers often fail to provide the necessary support for students to develop critical thinking skills, problem-solving abilities and enthusiasm for learning and this can particularly disadvantage students from low-income or marginalised backgrounds who rely heavily on schools for academic and personal development. In extreme cases, a teacher's underperformance can lead to disengagement, higher dropout rates, and a lack of preparation for future education or careers. While students undoubtedly suffer from teacher underperformance, teachers themselves often experience significant negative consequences as well. Underperforming teachers may face criticism from administrators, colleagues and parents, leading to stress, anxiety and low self-esteem.Many teachers enter the profession with a passion for education and



realising that they are not meeting expectations can be emotionally draining. Additionally, such teachers are more likely to receive negative performance evaluations, which can impact their job security, salary and professional growth opportunities. In some cases, chronic underperformance can even lead to disciplinary action or even job loss. The pressure to improve without adequate support can also lead to burnout, causing teachers to leave the profession altogether. Ultimately, the effects of teacher underperformance are felt on both sides, but the consequences for students can be more lasting and difficult to reverse.While teachers may struggle with professional setbacks, students who receive inadequate instruction may face lifelong challenges in education and career readiness. Schools must provide struggling teachers with professional development, mentorship, and support rather than simply penalising them. At the same time, policies must be in place to ensure that students do not suffer due to prolonged ineffective teaching. The argument that underperformance affects teachers more than students is not entirely accurate. The role of teachers in shaping student success is widely acknowledged, but the extent to which underperformance affects students remains a debated topic. Today, the presence of a standardised curriculum ensures that learning objectives remain consistent regardless of teacher quality. Moreover, beyond the classroom, students have access to private tutors, educational applications, library resources, and academic workshops. Many education systems do follow structured guidelines that specify what students must learn at each grade level, reducing variability in learning outcomes.

# Aga Khan IV: A bridge of tolerance in a polarised world

His legacy, embodied in the Aga Khan Development Network, stands as a testament to pluralism and social upliftment, offering a model of progressive faith World at large is suffering from acute polarisation based on religious fervour laced with extremism, supremacism and revisionism, across all faiths. This aggressive phenomenon when conflated with politics conjures a dangerous admixture of hatemongering, intolerance and 'othering'.Very rarely do such dark times lead to the positing of alternatives that bear progressive and reformist interpretations of faith, inter-faith dialogues, and celebration of the proverbial 'other'. One relatively small sect (estimated globally at about 20 million) that defied this regressive trend has been the Ismaili Muslims, led by their spiritual leader, Aga Khan, an honorific title held by the hereditary Imam of the Nizari Ismaili Shias.Recently the 49th Imam, Prince Shah Karim al Husseini, Aga Khan IV (revered as Mawlana Hazar Imam, by his adherents), passed away peacefully, leaving the world poorer with the loss of the rare 'bridge' in the divided world of faiths. He was a shining and rare example of how faith could be led to coexist in complete harmony with modernity, tolerance and large purposes in life. He defied so many stereotypes of religious leaders as he seamlessly connected the seemingly disconnected world of Ummah (Muslim world) with other faiths, the proverbial 'East' with the 'West', and even the sense of connecting the spiritual with the material, without ever losing the essential essence and benefit to humankind.The wise leader of his faith always chose the nobler path of



dialogue, inclusion and even protection of the 'other' with his foremost organisation, Aga Khan Development Network, employing over 96,000 people in 30 countries towards community work.As his foundation noted, "Throughout his life, His Highness emphasised the view of Islam as a thinking, spiritual faith: one that teaches compassion and tolerance and that upholds the dignity of humankind. As such, pluralism – the embrace and celebration of diversity – has formed a central pillar of the Ismaili Imamat's work". Delhi itself is witness to the yeoman service in restoring historical sites like the Humayun Tomb, Sunder Nursery, Hazrat Nizamuddin Basti and Abdur Rahim Khan-i-Khanan's Mausoleum. Their societal impact in reaching out to unseen millions with initiatives on health and nutrition, education, early childhood development, agriculture and food security, climate resilience, or even in the space of enterprise, is unprecedented in walking the talk of pluralism and social service.Even though the larger fount of Islam is going through a crisis of sectarian tensions – the sect led by Aga Khan constantly guided his adherents towards education, employability and peaceful coexistence with all other faiths. Sadly, such progressive anchorage and beliefs also led many within the Ummah to declare the Ismailis as apostates. Ironically no place personifies that dichotomy within faith than Pakistan itself, whose father of the nation, Mohammed Ali Jinnah, was an Ismaili.It is said Agha Khan I himself gave the name 'Mohammed Ali' to Qaid-e-Azam – however today Ismailis are now openly persecuted and discriminated against within Pakistan. They have even attempted to rewrite history by suggesting that Jinnah had opted to practice Sunni Islam by the end of his life! However, such open diminishment by the other majority strains of Islam has never stopped the Ismailis under Aga Khan to continue investing selflessly in things like Universities, Health facilities, rural support programs etc., be it Pakistan, or even in Afghanistan, where the Aga Khan Development Network remains committed with relief work, socio-economic projects and restoration work, despite the puritanical and discriminatory outlook of the Taliban.It is little wonder that the Indian Sub-Continent (home to the largest presence of Ismailis) has given a large number of Ismailis of eminence like entrepreneur-philanthropist Azim Premji, nuclear physicist-commentator Pervez Hoodbhoy, painter-filmmaker Tyeb Mehta, jurist-diplomat MC Chagla, Indian Air Force Chief Idris Hasan Latif, journalist-activist Sharm een Obaid etc., proving how the community always punched above its weight in terms of population numbers. Befittingly, the Indian Prime Minister condoled the passing away of Aga Khan IV by recollecting, "He was a visionary, who dedicated his life to service and spirituality.His contributions in areas like health, education, rural development and women empowerment will continue to inspire several people." Earlier in 2015, the Indian Government had conferred the Padma Vibhushan to Aga Khan IV.Given the bitter politics and narratives of the day that seek to 'divide' rather than 'unite' each other – the Aga Khanis are a glorious example of the model citizenry that is inclusive, progressive and concerned about the future, and not just mired in the darkness of the past.The forward-looking moorings were perhaps institutionalised with the selection of a twenty-one year Aga Khan IV (by his grandfather) overlooking his father, "in view of the altered conditions in the world in very recent years, including the discoveries of atomic sciences, I am convinced that it is in the best interest of the Shia Muslim Ismailian Community that I should be succeeded by a young man", and therefore the "Imam of the atomic age" lived up to his credo and expected anchorage.Today the mantle passes on to his son, Prince Rahim Aga Khan, to continue providing that hope and direction not just to Ismailis, but also to the larger comity of Ummah and mankind, to still persevere with hope in interfaith dialogue and collective progress, as an investable possibility.










# దొరికిందే ఛాన్స్.. బీసీసీఐని ఏకిపారేస్తోన్న పాక్ క్రికెట్ ఫ్యాన్స్



పాకిస్థాన్ - భారత్ వైర్యం ఇప్పటిది కాదు. ఎన్నో దశాబ్దాల నుంచి కొనసాగుతూనే ఉంది. ఏ విషయంలోనైనా అవకాశం కుదిరినప్పుడల్లా మనోళ్లు వారితో, వారు మనోళ్లతో పోటీ పడుతూ గొడవపడూతూనే ఉంటారు. ముఖ్యంగా దాయాది దేశమైతే అవకాశం కోసం కాపుకాచి మరీ చురకలంటించేందుకు ప్రయత్నిస్తుంటుది. అలా తాజాగా క్రికెట్ విషయానికొస్తే.. పాకిస్థాన్ అభిమానులు దొరికిందే అవకాశం అంటూ బీసీసీఐపై గ్యాప్ లేకుండా సెటైర్లు వేస్తూ రెచ్చిపోయారు. ఇంతకీ అసలేం జరిగిందంటే?టీమిండియా - ఇంగ్లాండ్ మధ్య కటక్ వేదికగా జరిగిన రెండో వన్డేలో ఫ్లడ్ లైట్లు మొరాయించడం వల్ల కాసేపు ఆట నిలిచిపోయిన సంగతి తెలిసిందే. అయితే స్టేడియం సిబ్బంది తక్షణమే స్పందించడంతో ఫ్లడ్ లైట్స్ సమస్య తీరి మ్యాచ్ కొనసాగింది. ఈ సంఘటన జరిగిన ఒక్క రోజు ముందే.. పాకిస్థాన్ గడాఫీ వేదిక జరిగిన మ్యాచ్ లో న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్ర.. బంతి తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. పైగా త్వరలో ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీకి వేదిక కూడా ఇదే.ఈ గాయం.. నాసిరకమైన ఫ్లడ్ లైట్ల కారణంగా, సరిగ్గా కనిపించక జరిగిందని భారత క్రికెట్ అభిమానులు తీవ్రంగా ఆరోపించారు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఏర్పాటు చేసిన స్టేడియంలో ఆటగాళ్ల భద్రత విషయమై పీసీబీ సరిగ్గా ఏర్పాట్లు చేయలేదని ఏకీపారేశారు. ఏర్పాట్లు చేయలేకపోతే ఛాంపియన్స్ ట్రోఫీ వేదికను దుబాయ్‌కు మార్చేయాలని డిమాండ్ చేశారు.అలా భారత క్రికెట్ ఫ్యాన్స్ ఫ్లడ్ లైట్ల విషయంలో విమర్శించిన అనంతరం.. కటక్ స్టేడియంలో ఫ్లడలైట్ల సమస్య ఏర్పడింది. దీంతో దొరికిందే అవకాశం అన్నట్టుగా పాక్ క్రికెట్ అభిమానులు బీసీసీఐపై రెచ్చిపోతున్నారు. మీకు అవసరమైతే పాకిస్థాన్ లేదా చైనా ఫ్లడ్ లైట్స్ ను సరఫరా చేస్తుంది.. అంటూ విమర్శలు చేస్తున్నారు. మమ్మల్ని నిందించే ముందు మీ సంగతి చూసుకోండి అని అంటున్నారు.

# 'నన్ను ఎవడ్రా ఆపేదీ.. టీమిండియాలో చోటు దక్కించుకుంటా!': రోహిత్ శర్మ ఫ్రెండ్




టీమిండియాలో తాను తిరిగి స్థానం దక్కించుకుంటానని ఆశాభావం వ్యక్తం చేశాడు 33ఏళ్ల సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్. ప్రస్తుతం దేశవాళీ క్రికెట్ లో ఫుల్ ఫామ్ లో ఉన్న అతడు... భారత జట్టులో చోటు దక్కించుకునే విషయంపై ఇప్పటికీ తాను పోటీలోనే ఉన్నట్లు తెలిపాడు. తాజాగా హరియాణాతో జరిగిన రంజీ క్వార్టర్ ఫైనల్ లో 18.5 ఓవర్లలో 58 పరుగులిచ్చి వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టును దెబ్బతీశాడు. ఈ నేపథ్యంలో అతడు తన ఫామ్ తో పాటు టీమిండియాలో చోటు గురించి మాట్లాడాడు.

**ఎవరికైనా సహజమే కదా..**

"టీమిండియాలో చోటు దక్కకపోతే బాధ, నిరాశ కలగడం ఏ క్రికెటర్ కైనా సహజమే. క్రికెట్ ఆడకుండా ఇంట్లోనే కూర్చుంటే ఆలోచనలు ఎక్కువైపోతాయి. నేను ఒక్కసారి మైదానంలోకి దిగితే నా దృష్టంతా ఆటపైనే ఉంటుంది. క్లబ్, ఐపీఎల్, రంజీ, భారత జట్టు.. ఎందులో అయినా బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వాలనే ఆశిస్తాను. మరో ఆలోచన ఉండదు" అని చెప్పుకొచ్చాడు.'నేనే ఛాంపియన్.. నాకన్నా పోటుగాడు లేడు!' - శ్రేయస్ అయ్యర్"'నేనే ఛాంపియన్.. నాకన్నా పోటుగాడు లేడు!' - శ్రేయస్ అయ్యర్"

**పోటీలోనే ఉన్నా..**

టీమిండియాలో చోటు కోసం తాను పోటీలోనే ఉన్నానని అన్నాడు శార్దూల్. జూన్ - జులైలో ఉండబోయే ఇంగ్లాండ్ టూర్ తో భారత జట్టులోకి పునరాగమనం చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశాడు. టీమిండియాలో స్థానం సంపాదించడమే తన దృష్టి అని, అదే ఎప్పుడూ తన లక్ష్యమని అన్నాడు.

**ఐదో టాప్ స్కోరర్ గా...**

ప్రస్తుతం దేశవాళీలో అడుతోన్న అతడు.. గత 9 ఇన్నింగ్స్‌ల్లో 44 సగటుతో 396 పరుగులు చేసి.. ముంబయి జట్టులో ఐదో టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. ఇందులో ఓ శతకం, మూడు అర్ధ శతకాలు ఉన్నాయి. బంతితోనూ 32 వికెట్లు తీశాడు. టీమిండియా తరఫున 11 టెస్టులు, 47 వన్డేలు, 25 టీ20 మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించాడు. కాగా, శార్దూల్ ఠాకూర్ ప్రాతినిధ్యం వహిస్తోన్న ముంబయి రంజీ జట్టులో రోహిత్ శర్మ కూడా ఉన్నాడు. వీరిద్దరు బయట కూడా మంచి సన్నిహితులే.

# ప్రదీప్ రంగనాథన్.. ఈసారి బీటెక్ డ్రాగన్

ఒక్క ఫ్రైడేతో స్టార్ గా మారిపోయిన వారిలో ప్రదీప్ రంగనాథన్ ఒకరు. పెద్దగా అంచనాలు లేకుండా వచ్చిన 'లవ్ టుడే' 100 కోట్ల కలెక్షన్స్ తో సెన్సేషన్ క్రియేట్ చేశాడు. తెలుగులోనూ యువతలో తనకంటూ ఓ క్రేజ్‌ని సంపాదించుకున్న ఈ యువ హీరో, ఇప్పుడు మరొక వినూత్న కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. బీటెక్ యూత్ ని బాగా కనెక్ట్ చేసే విధంగా కథలను ఎంచుకునే ప్రదీప్, ఈసారి బ్యాక్ డ్రాప్ లో 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' అంటూ ప్రేక్షకులకు మరోసారి మజా ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు.ఈ సినిమాకు అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించగా, కథలో కాలేజ్ లైఫ్ కామెడీ, మధ్యతరగతి ఫ్యామిలీ లైఫ్ కు సంబంధించిన అంశాలను కలిపి చూపించనున్నట్లు అర్థమవుతుంది. ఇందులో ప్రదీప్ సరసన అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. అశ్వత్ మారిముత్తు గతంలో 'ఓ మై గాడ్' వంటి మంచి లవ్ స్టోరీతో తమిళ్ తెలుగులో మంచి క్రేజ్ అందుకున్నాడు. ఇప్పుడు మరింత ఎంటర్‌టైనింగ్ కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చాడు.ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ చూస్తే, ప్రదీప్ మరోసారి తన కామెడీ టైమింగ్‌తో, మాస్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకునేలా కనిపిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదల కాగా, ప్రేక్షకులను బాగా ఆకర్షిస్తోంది. కాలేజీ లైఫ్ నేపథ్యంగా ఉండే కథలో బిటెక్ లో భారీ బ్యాక్ లాగ్స్ తో అల్లరిగా తిరిగే కుర్రాడు ప్రేమలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు అలాగే ఫ్యామిలీ కోసం అతను ఏం చేశాడు అనే పాయింట్స్ ఆసక్తికరంగా ఉన్నాయి.ప్రేమలో వచ్చే మార్పులు, హీరో జీవితం ఎలా మారిపోతుందనేదానిపై ప్రధానంగా ఫోకస్ చేశారు. ప్రదీప్ ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్, యూత్‌ఫుల్ బ్యాక్‌డ్రాప్, రొమాంటిక్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి ట్రైలర్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాయి. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ మరోసారి తన నటనతో ఆకట్టుకునేలా కనిపిస్తోంది. ఆమె లుక్స్, పాత్ర డిజైన్ ట్రైలర్‌లో మంచి హైలైట్ అయ్యాయి. అలాగే, మరో హీరోయిన్ కయాదు లోహర్ కూడా తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.దర్శకుడు అశ్వత్ స్క్రీన్‌ప్లే చాలా ఆసక్తికరంగా మలిచినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఈ సినిమా కూడా 'లవ్ టుడే' లా భారీ విజయాన్ని సాధించగలదా అనే చర్చ నడుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా అప్డేట్స్, టీజర్ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన తెచ్చుకున్నాయి. ట్రైలర్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ కథలో ప్రదీప్ పాత్ర ఎలా ఉంటుందో, ఆయన పాత్ర వెనక ఉన్న డ్రామా ఏమిటో తెలుసుకోవాలని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నెల 21న సినిమా థియేటర్లలో విడుదల కాబోతోంది. తమిళంతో పాటు తెలుగులోనూ రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. 'లవ్ టుడే' తర్వాత ప్రదీప్‌కు తెలుగులోనూ అభిమానులు పెరిగారు. మరి ఈసారి అతను ఎలాంటి సక్సెస్ అందుకుంటాడో చూడాలి.




# ఆ సరైనోడు నాగ చైతన్యానేనా..?



కొన్ని కాంబినేషన్స్ సినిమా అంటే చాలు ఆడియన్స్ లో ఒక వైబ్ ఏర్పడేలా చేస్తాయి. సెట్స్ మీదకు వెళ్లడానికి ముందే ఆ సినిమాల గురించి ఆడియన్స్ అంతా కూడా ఎగ్జైట్ అవుతుంటారు. ముఖ్యంగా టాలీవుడ్ లో మాస్ డైరెక్టర్ కి కేరాఫ్ అడ్రస్ గా మారిన బోయపాటి శ్రీను ఏ హీరోతో సినిమా చేసినా సరే ఆ కాంబో సంథింగ్ స్పెషల్ అనిపించేలా ఉంటుంది. బాలయ్యతో బోయపాటి శ్రీను సినిమాలు బాక్సులు బద్ధలు అవుతాయి. ఐతే మిగతా హీరోలకు కూడా బోయపాటి సూపర్ హిట్స్ ఇచ్చారు.ముఖ్యంగా అల్లు అర్జున్ కి బోయపాటి శ్రీను సరైనోడుతో సూపర్ హిట్ ఇచ్చారు. ఇప్పుడు పుష్ప గా తన ఊర మాస్ యాటిట్యూడ్ ని ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తున్నారు అంటే అది సరైనోడు సినిమాలో బోయపాటి ఇచ్చిన బూస్టింగ్ అనే చెప్పొచ్చు. ఐతే అల్లు అరవింద్ బ్యానర్లో బోయపాటి శ్రీను డైరెక్షన్ లో మరో సినిమా ఉంటుందని కొన్నాళ్లుగా వినిపిస్తున్న వార్త. కానీ ఆ సినిమా ఇప్పటివరకు సెట్ అవ్వలేదు.తాజాగా తండేల్ హిట్ తో అల్లు అరవింద్ కి ఒక క్లారిటీ వచ్చినట్టు ఉంది. అందుకే బోయపాటి శ్రీను సినిమాను నాగ చైతన్యతో లాక్ చేస్తున్నట్టు తెలుస్తుంది. అక్కినేని హీరోల్లో తన పంథాలో సినిమాలు చేస్తూ వస్తున్న నాగ చైతన్య తండేల్ సినిమాతో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేశాడు. తండేల్ ప్రెస్ మీట్ లోనే నాగ చైతన్యతో మరో మాస్ సినిమా చేస్తున్నామని చూచాయగా హింట్ ఇచ్చారు అల్లు అరవింద్.ఇక ఇప్పుడు బోయపాటి శ్రీను కాంబోలో నాగ చైతన్య హీరోగా ఒక సినిమా ప్లానింగ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. తనకు తండేల్ ఇచ్చిన అల్లు అరవింద్ తో నాగ చైతన్య ఎలాంటి సినిమా చేద్దామన్నా రెడీ అనేస్తున్నాడు. బోయపాటి శ్రీను ప్రస్తుతం అఖండ 2 చేస్తున్నాడు. ఆ సినిమా పూర్తి కాగానే నాగ చైతన్యతో సినిమా ఉండే ఛాన్స్ లు ఉన్నాయి. మరి చైతన్యతో బోయపాటి సినిమా కన్ ఫర్మ్ అయితే మాత్రం అక్కినేని ఫ్యాన్స్ కి అంతకుమించిన మాస్ ఫీస్ట్ మరోటి ఉండదని చెప్పొచ్చు.

# 2027 సంక్రాంతి లాక్ చేసిన వెంకటేష్..!

సంక్రాంతికి రిలీజైన సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఫ్యామిలీ సినిమాతో 300 కోట్లు కలెక్షన్స్ తో అదరగొట్టాడు వెంకటేష్. తన మార్క్ సినిమా చేస్తే ఆడియన్స్ ఎలాంటి హిట్ అందిస్తారు అన్నది అర్థమైంది. ఇక ఈ సినిమా అందుకున్న సక్సెస్ ని పురస్కరించుకుని లేటెస్ట్ గా సంక్రాంతికి వస్తున్నాం విక్టరీ వేడుక జరిగింది. ఈ వేడుకలో తన సినిమాను ఇంతగా ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు వెంకటేష్.నువ్వు నాకు నచ్చావ్ సినిమాలో భోజనం టైంలో ప్రార్థన చేసినట్టుగా దేవుడా ఓ మంచి దేవుడా అడక్కుండానే కలియుగ పాండవులు సినిమా ఇచ్చావు.. చంటి లాంటి సూపర్ హిట్ సినిమా ఇచ్చావ్.. ప్రేమించుకుందాం రా, రాజా, తులసి, లక్ష్మి లాంటి సినిమాలు ఇచ్చావ్. 2000 లో బ్లాక్ బస్టర్ హిట్ కలిసుందాం రా ఇచ్చావ్. 2025 లో మళ్లీ సంక్రాంతికి వస్తున్నాం లాంటి సూపర్ హిట్ ఇచ్చావ్ అని అన్నాడు. 5,10 ఏళ్లుగా సినిమా థియేటర్ కు వెళ్లని వారు కూడా ఈ సినిమా చూశారని తెలిసింది దానికి చాలా సంతోషమని అన్నారు వెంకటేష్.ఇక ఈ క్రమంలో మళ్లీ 2027 సంక్రాంతికి వస్తామని చెప్పేశారు. సో వెంకటేష్ మళ్లీ 2027 సంక్రాంతికి మరో సినిమాతో రాబోతున్నారు. అది అనిల్ రావిపూడి డైరెక్షన్ లోనే.. దిల్ రాజు బ్యానర్ లోనే ఉంటుందా లేదా మరో బ్యానర్ సినిమా అవుతుందా అన్నది తెలియాల్సి ఉంది. వెంకటేష్ తన మార్క్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చేస్తే రిజల్ట్ ఎలా ఉంటుందో సంక్రాంతికి వస్తున్నాం రిజల్ట్ చూస్తే అర్థమవుతుంది.వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం 300 కోట్ల వసూళ్లను ఇది కలా నిజమా అని తెలియట్లేదని చెప్పడం ఈ సక్సెస్ ఆయనకు ఎంత జోష్ అందించింది అన్నది చెప్పొచ్చు. ఇన్నాళ్లుగా తనని ఆదరిస్తున్న ప్రేక్షకులకు అభిమానులకు తన స్పెషల్ థాంక్స్ చెప్పారు వెంకటేష్. వెంకటేష్ అనిల్ రావిపూడి 3 సినిమాలు చేస్తే 3 సక్సెస్ అందుకున్నాయి. హ్యాట్రిక్ సినిమాగా వచ్చిన సంక్రాంతికి వస్తున్నం బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమా హిట్ తో వెంకీ మామ లో స్పెషల్ జోష్ కనిపిస్తుంది.ఇదే ఊపులో రాబోతున్న సినిమాలతో కూడా అదరగొట్టాలని దగ్గుబాటి ఫ్యాన్స్ కోరుతున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM